# నిజం చెప్పుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 07-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 276 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### అమిత్ షాను కలిసిన కోల్‌కతా వైద్యురాలి తల్లిదండ్రులు

కోల్ కతా, నవంబర్6,(నిజం చెపుతాం) కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోల్‌కతా వైద్యురాలి తల్లిదండ్రులు కలిశారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలంటూ బాధిత కుటుంబ సభ్యులు లేఖ రాశారు.బుధవారం కలిసేందుకు అనుమతి రావడంతో బాధితురాలి తల్లిదండ్రులు.. అమిత్ షాను కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు

### మహిళలకు రిజర్వేషన్లు పెంపు

నవంబర్6,(నిజం చెపుతాం) మధ్యప్రదేశ్లో అధికారంలో ఉన్న మోహన్ యాదవ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్లను పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి మధ్యప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లను కల్పించనున్నట్లు వెల్లడించింది. కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్లా వెల్లడించారు.

## ట్రంప్‌కు మోదీ అభినందనలు

- కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు
- "చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్
- ప్రపంచ శాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూ ఢిల్లీ,నవంబర్6,(నిజం చెపుతాం): అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపుగా ఖాయమైంది.ఆయన మెజార్టీ మార్క్‌కు అతి చేరువలో ఉన్నారు. ఈ సందర్భంగా ట్రంప్‌నకు ప్రధాని మోదీశుభాకాంక్షలు తెలియజేశారు. కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు."చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ నకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్టుగా.. భారత్-యూఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచ శాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం" అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు.ఇదిలా ఉంటే.. ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో విజయానికి అతి సమీపంలో ఉన్నారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. "ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను" అని అన్నారు.

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి



- రెండో విడత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఈనెల 14న మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉంది
- సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కులగణన సర్వే
- రాష్ట్రంలో 21వేల మంది టీచర్లకు పదోన్నతులు, 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్6,(నిజం చెపుతాం): రెండో విడత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఈనెల 14న మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అదే రోజున 15వేల మందితో కార్యక్రమం చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులను వచ్చే విద్యా సంవత్సరంలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. వైరా, మధిర నియోజకవర్గానికి చెందిన గురుకుల విద్యార్థులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన చదువు అందించడమే తమ లక్ష్యమని.. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కులగణన సర్వే చేస్తోందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 21వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు.. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని. అందుకే విద్యార్థి, నిరుద్యోగుల కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం వివరించారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. చదువుతో పాటు విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించేలా ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనమవుతాయని, గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా డయల్ 100కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామసాయం రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణలో 2008 డీఎస్సీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్

- 2008 డీఎస్సీ అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం
- నవంబర్ 8వ తేదీ లోపు అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- డీఈడీ ఉన్నవారికి 30 శాతం ఎస్జీటీ పోస్టులు కేటాయింపు
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష

హైదరాబాద్,నవంబర్6,(నిజం చెపుతాం) తెలంగాణలో 2008 డీఎస్సీ అభ్యర్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2008 డీఎస్సీ అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది.ఉమ్మడి జిల్లాలకు పరిశీలకులను నియమించింది. నవంబర్ 8వ తేదీ లోపు అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించింది.నిర్ణీత ప్రొఫార్మాలో సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థుల జాబితాను సమర్పించాలని సూచించింది. కాగా, కాంట్రాక్ట్ ప్రాతిపదికన డీఎస్సీ 2008 అభ్యర్థులను తీసుకోవాలని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని డీఈవో కార్యాలయాల్లో దరఖాస్తులకు అవకాశం కల్పించింది.హైదరాబాద్ మినహా ఇతర జిల్లాల్లో పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. డీఈడీ ఉన్నవారికి 30 శాతం ఎస్జీటీ పోస్టులు కేటాయించింది. 30 శాతం రిజర్వేషన్ వల్ల నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ప్రభుత్వం ఇప్పటికే సమాచారం ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 1200 మంది అభ్యర్థులకు లబ్ధి చేకూరనుంది. అంతేగాక, వారి 16 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది.తెలంగాణ టెట్ నోటిఫికేషన్ దరఖాస్తుల స్వీకరణ ఆలస్యంతెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. పాఠశాల విద్యాశాఖ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నవంబర్ 5 నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఆ తర్వాత పలు కారణాలతో నవంబర్ 7 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రకటించింది. కాగా, వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించగా.. ఇప్పటికే ఫలితాలు కూడా విడుదల అయ్యాయి.ఇక రెండో టెట్‌కు నవంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేస్తామని గతంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. టెట్ పేపర్-1కు డీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు కాగా... టెట్ పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు.

## విచారణ సజావుగా సాగేనా...

- సొసైటీ లో జరిగినా అక్రమాలపై విచారణ...!
- నిజాలు నిగ్గు తేల్చాలి....
- బాధితులకు న్యాయం జరిగేనా...?






కల్లూరు ,నవంబర్6,(నిజం చెపుతాం) :: విశాల సహకార పరపతి సంఘములో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న తోట ప్రవీణ్ ఈ నెల 25న తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేయగా డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ అక్టోబర్ 28న విచారణ అధికారిని నియమించారు. సోమవారం ఖమ్మంలో జరిగిన గ్రీవెన్స్ లో తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదును అందజేశారు. కల్లూరు సొసైటీలో పలు అవకతవకలకు పాల్పడ్డారని, ధాన్యం కొనుగోలు కమిషన్ గోల్మాల్ అయ్యాయని, సర్వీస్ రికార్డు ట్యాంపరింగ్ జరిగిందని, గతములో జరిగిన విచారణ లో అధికారుల తప్పుడు వాంగ్మూలం ఇచ్చారని, 2006 నుండి 2021 వరకు సబ్ స్టాఫ్ కున్న వ్యక్తి స్టాఫ్ అసిస్టెంట్ గా పనిచేసినానని తప్పుడు వాంగ్మూలము ఇచ్చి అధికారులను, పాలకవర్గాన్ని మోసం చేసి సీఈఓ అయ్యాడని అన్న ఆరోపణలపై కలెక్టర్ దృష్టికి తీసుకోవడంతో అట్టి ఫిర్యాదు పై ఆయన తీవ్రంగా స్పందించారు. తక్షణమే విచారణ జరిపి నివేదికను అందించాలని ఆదేశించినట్లు సమాచారం తెలియ వచ్చింది.డిసిఓ ఆదేశాలతో జిల్లా సొసైటీ అధికారిని ఉషారాణి కల్లూరు సొసైటీలో మంగళవారం విచారణ చేపట్టారు. ఈ విచారణ సజావుగా సాగినా.. నిజాలు నిగ్గు తేలేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు వారు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా సొసైటీ అక్రమాలపై చర్యలు తీసుకునేలా నివేదికలు ఉండాలని ప్రజలు అంటున్నారు. ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి జిల్లా కలెక్టర్ చెంతకు చేరితే చర్యలు తీసుకునే అవకాశం ఉంది. సంవత్సర కాలం నుంచి అధికారులు చుట్టూ తిరిగి ప్రాధాయపడుతున్న విచారణ జరుగుతున్న ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగకపోవడంతో జిల్లా కలెక్టర్ కలవడంతో ఇప్పటికైనా మాకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విచారణలో న్యాయం జరగకపోతే 51 ఎంక్వయిరీ చేసి సమగ్ర విచారణ జరిపితే సొసైటీ అక్రమాలు బయటపడే అవకాశం ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

- ఐకేపీ కేంద్రాల ఏర్పాటు ఆలస్యం కావడంతో వడ్లు దళారుల పాలయ్యాయని మండిపాటు
- ఈ ప్రభుత్వం రైతుల కంట కన్నీరు పెట్టిస్తుందని ఆగ్రహం



హైదరాబాద్,నవంబర్6,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ, చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. ఈ దఫా 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పి... సకాలంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దీంతో రైతుల వడ్లు దళారుల పాలయ్యాయని విమర్శించారు. ఇది రైతు ప్రభుత్వం కాదని... రాబందు ప్రభుత్వమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పలు ప్రాంతాల్లో రైతులు తమ వడ్లను స్థానిక రైస్ మిల్లర్లకు, దళారులకు విక్రయించుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎన్నో మాటలు చెప్పింది... అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క మంత్రి కూడా కల్లాల వద్దకు వెళ్లి పరిస్థితిని చూడటం లేదన్నారు. బోనస్ ఇవ్వకుండా, వడ్లను కొనుగోలు చేయకుండా రైతులకు ప్రభుత్వం నష్టం చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని... వారితో కన్నీళ్లు పెట్టిస్తోందన్నారు.బీఆర్ఎస్ హయాంలో కలుపు తీయకముందే రైతుబంధు డబ్బులు వచ్చేవని... దీంతో రైతులు సకాలంలో ఎరువులు కొనుగోలు చేసేవారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధును కూడా ఎగ్గొట్టిందని విమర్శించారు. వానాకాలం, యాసంగి పంటలకు గాను ప్రభుత్వం రైతులకు రూ. 7,500 చొప్పున రెండుసార్లు మొత్తం రూ. 15 వేలు బాకీ పడిందన్నారు. దీనిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రెండే రెండు ఉంటాయని... ఒకటి ఒట్లు... రెండు తిట్లు అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్,నవంబర్6,(నిజం చెపుతాం) గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్‌భవన్‌లో కలిశారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు కూడా రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. వారు సచివాలయం నుంచి నేరుగా రాజ్ భవన్ చేరుకున్నారు. కులగణనకు సంబంధించి వివిధ అంశాలను గవర్నర్‌కు సీఎం వివరించారు.కులగణనతో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని గవర్నర్‌కు తెలిపారు. ఈ సమగ్ర సర్వేను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదే సమయంలో తన సోదరుడి కుమార్తె వివాహానికి కూడా గవర్నర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.గవర్నర్‌ను కలిసిన వారిలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్ భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు ఉన్నారు.

## తిరుమలగిరి మండల కేంద్రంలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు.



తిరుమలగిరి( సాగర్) నవంబర్ 6 (నిజం న్యూస్)

తి రుమలగిరి సాగర్ మండల కేంద్రంలో సబ్ మార్కెట్ యార్డు నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాగార్జున సాగర్ శాసన సభ్యులు శ్రీ కుందూరు జయ వీర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు. ప్రతి ఐకెపి సెంటర్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి, డైరెక్టరు పాండు నాయక్, రాములు నాయక్, మంగమ్మ, మండల నాయకులు శాగం రాఘవ రెడ్డి, శౌరి నాయక్, కత్తి యాదగిరి రెడ్డి, వెంకన్న, బద్రి నాయక్, హచ్చు నాయక్, నగేష్ నాయక్, శ్రవణ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి, హరి నాయక్, శ్రీధర్ రెడ్డి, బొమ్ము సాయి,పాండు రంగా, రాజు సూరి, నాగ నాయక్, శంకర్ నాయక్, కృష్ణ, రాజోలు, మోతి, సర్దార్, నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి



వలిగొండ నవంబర్ 6 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన సారగండ్ల నవీన్ రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్ధన్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ సర్పంచ్ జినుకల దానయ్య కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ మత్స్యకార్మిక సంఘం నిమ్మల రవికుమార్ మాజీ ఎంపిటిసి బైకానీ ముత్యాలు మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య కసిరబోయిన లింగయ్య జాడ నవీన్ నిమ్మల బిక్షం ఎర్ర గుట్ట వెరుపుల అబ్బయ్య నిమ్మల స్వామి బోగారం మైపాల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

## బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే




వలిగొండ నవంబర్ 6 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి కరపత్రాలు, ఆహ్వాన పత్రిక, గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందచేసి శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చక సిబ్బంది, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు కోమరెడ్డి నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన: కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు

మునుగోడు నవంబర్ 06 (నిజం న్యూస్): మునుగోడు మండలం, చొల్లెడు



గ్రామానికి చెందిన చిలువేరు విజయకి మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు అయిన రూ.20,000/- చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, జనిగల సైదులు, చిలుముల రుద్రయ్య ,కదిరే లింగయ్య తదితరులు పాల్గొన్నారు...


## వలిగొండలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

వలిగొండ నవంబర్ 6 (నిజం చెపుతాం)



మండల పరిధిలో ఉన్న క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ద్యానబోయిన యాదగిరి, కవిడే సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ప్రొద్దటూర్ గ్రామంలో సంఘం జిల్లా మహాసభల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిందని, యువకుల కోసం కృషి చేస్తామని అనేక వాగ్దానాలు ఇచ్చి వాటి అమలుకోసం ఎటువంటి ప్రయత్నాలు చేయటం లేదని అన్నారు. మండల పరిధిలోని అనేక గ్రామాలలో వందలాది మంది క్రీడకారులు ఉన్నపటికీ వారికి ఉపయోగపడే మినీ స్టేడియం లేకపోవడం వలన నష్టపోతున్నారని, వెంటనే దానిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్సం శ్రీకాంత్, దండు వేణు, పెద్దబోయిన బీమరాజు, మల్లేష్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ను సత్కరించిన పల్లెర్ల వెంకన్న గుప్తా



యాదగిరిగుట్ట,నవంబర్ (నిజంచెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అదనపు కలెక్టర్( రెవిన్యూ ) గా బాధ్యతలు తీసుకున్న వీరారెడ్డిని తన చాంబర్లో సివిల్ సప్లై ప్యాడి కాంట్రాక్టర్ పల్లెర్ల వెంకన్న గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## తెలుగుదేశం బలోపేతానికి నూతన శక్తిగా పోగుల సైదులు గౌడ్ - నల్లగొండ పార్లమెంట్ టీడీపీ కమిటీలో నియామకం




మిర్యాలగూడ నవంబర్ 6 (నిజం న్యూస్)

నల్లగొండ, నవంబర్ 6: తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నల్లగొండ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులుగా పోగుల సైదులు గౌడ్ గారు నియమితులయ్యారు. ఈ సందర్భాన తాను పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ, తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం సాధించేందుకు కట్టుబడి ఉంటానని పోగుల సైదులు గౌడ్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు చంద్రబాబు నాయుడు గారికి మరియు తమ నియామకానికి సహకరించిన టీడీపీ నాయకులు బక్కన నరసింహులు, నన్నూరి నర్సిరెడ్డి, నెల్లూరి దుర్గాప్రసాద్, జడ రాములు యాదవ్ గార్లకు సైదులు గౌడ్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నియామకం నల్లగొండ జిల్లాలో టీడీపీకి మరింత మద్దతు లభించేలా చేస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ధాన్యం కొనుగోలును వెంటనే వేగవంతం చేయాలి


పశ్య పద్మ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబరు 06(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం సమావేశం ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ హాజరై మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో కుప్పలు పోసిన ధాన్యాన్ని వెంటనే వేగవంతం చేయాలని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని అన్నారు. రైతులకు 2 లక్షల రూపాయలు పైబడిన రుణాలను వెంటనే మాఫీ చేయాలని రైతులు పండించిన పత్తి క్వింటాలకు మద్దతు ధర 10వేల రూపాయలు ప్రభుత్వం అందించాలి అని పశ్య పద్మ డిమాండ్ చేశారు. బోనసు దొడ్డు వడ్లకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య, రైతు సంఘం నాయకులు ఉప్పుల కొమరయ్య,జక్క దయాకర్ రెడ్డి,తెడ్డు ఆంజనేయులు,మల్లారెడ్డి సంగం గణేష్,రామకృష్ణ, అంజయ్య,నల్లవెల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మొల్కపట్నం లో వైకుంఠ దామముల నిర్లక్ష్య పరిస్థతి - గ్రామస్తుల ఆవేదన





వేములపల్లి నవంబర్ 6 (నిజం న్యూస్)

వేములపల్లి మండలంలోని గ్రామాలలో ఉన్న వైకుంఠ దామములు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. గత ప్రభుత్వంలో ఎంతో శ్రమతో నిర్మించిన ఈ వైకుంఠ దామములు అప్పట్లో అన్ని సౌకర్యాలతో ఉండేవి. కానీ ప్రస్తుతం పంచాయితీ కార్యదర్శులు మరియు ఇతర స్థానిక అధికారులు వాటి నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారు. వైకుంఠ దామాల పరిసర ప్రాంతాలు పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో, గ్రామస్తులు వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. సర్పంచులు పదవులు ఖాళీగా ఉండడం, అలాగే కార్యదర్శులు సరైన పట్టింపు చూపకపోవడం వల్ల, ఈ దామాలు దుర్వినియోగానికి గురై ఆ సౌకర్యాలు పూర్తిగా నశించిపోతున్నాయి. గ్రామ ప్రజలు ఈ సమస్యను మీడియా ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వైకుంఠ దామములను పునరుద్ధరించి, శుభ్రత పరిరక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## 68వ ఎస్.జీ.ఎఫ్. బాస్కెట్ బాల్ క్రీడలలో పాల్గొననున్న జే.ఎం.జే విద్యార్థులు



ఆలేరు నవంబర్ 6 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జే.ఎం.జే పాఠశాలకు చెందిన విద్యార్థులు 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ టోర్నమెంట్ సెలక్షన్స్ అండర్ 14 బాయ్స్ మరియు గర్ల్స్ విభాగం లో నవంబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు కొంపల్లి మరియు మేడ్చల్ లో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొననున్న ఆరుగురు (6) విద్యార్థులు విద్యార్థులు జయ శ్రీ, నవ్య శ్రీ, తబస్సుమ్, వైష్ణవి, అనుశ్రీ మరియు బాయ్స్ లో నిఖిల్ లు పాల్గొంటారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యాట సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి మద్దినేని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు.

## బీసీ కులగణన సర్వే పక్రియను ప్రారంభించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 06(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీసీ కులగణన సర్వే పక్రియను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీసీ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల,సమగ్ర ఇంటింటి కుటుంబనికి సంబంధించిన సర్వేను ఈ పక్రియలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిదేవులపల్లి మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



అడవిదేవులపల్లి :నవంబర్ 06(నిజం న్యూస్)

ఈరోజు ఆడదేవులపల్లి మండల కేంద్రంలో, మరియు మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి పద్మ 13,500, ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొమ్ము పెద వెంకయ్య 60,000, బంగారు కుంట తండా గ్రామానికి చెందిన ఆంగోత్ మంజుల 14,500, కొత్త నందికొండ గ్రామానికి చెందిన రమావత్ సుశీల 29,000 అర్హులైన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేయడం జరిగింది. బండి నాగేశ్వరరావు,బండి నరసింహారావు,బొడ్డుపల్లి నారాయణ,పిల్లి చిరంజీవి,బంగారు నాయక్, అన్నెబోయిన మల్లికార్జున్,సాయం సతీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం



ఆలేరు నవంబర్ 6 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగావిఫలమైందని ఆలేరు బిజెపి మండల పార్టీ అధ్యక్షు లు పూజారి కుమారస్వామి గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారజిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ అక్టోబర్ నెలలో ఏర్పాటు చేయాల్సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పుడు ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు? ఇప్పటికే చాలా వరకు రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించారని దీంతో పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్నారన్నారు. మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ వడ్డేపల్లి కిషన్, మండల నాయకులు కంతి రవి,అమరేందర్, సారయ్య, కృష్ణమూర్తి, పరశురాములు, శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళల పాలాభిషేకం బిఎల్ఆర్ కి




మిర్యాలగూడ నవంబర్ 6 (నిజం న్యూస్)

మిర్యాలగూడ, నవంబర్ 6: స్థానిక రాజీవ్ చౌరస్తా వద్ద 400 మంది బీసీ మహిళలు తమ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళలు తమ మనసులోని కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీ వర్గాలకు చేసిన సేవలు విశేషమని వారు ప్రశంసించారు. మహిళలు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రతి బీసీ కుటుంబానికి కల్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం వంట సామాగ్రి ఉచితంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, ఎవరైనా బీసీ కుటుంబ సభ్యులు మరణిస్తే, “ఈశ్వర బంధం” పేరుతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు వైకుంఠ రథం అందించడమే కాకుండా, దహన సంస్కారములు పూర్తయ్యేవరకు అక్కడే ఉండి, తిరిగి బంధువులను ఇంటికి చేర్చే వరకు భోజన సదుపాయం ఉచితంగా కల్పించేవారు. ఈ కార్యక్రమంలో దోనేటి రాధా, పర్సనబోయిన నాగలక్ష్మి, మనమ్మ ఎల్లమ్మ, లక్ష్మి, సౌందర్య, మట్టమ్మ, పుల్లమ్మ, లింగమ్మ, ధనమ్మ లాంటి మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నవంబర్ 3న బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న, సీఎంలపై చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ ఈ పాలాభిషేకం నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సర్వేను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



రాజపేట,నవంబర్6 (నిజంచెపుతాం)

రైతులు తమ పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని రాజపేట మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్ అన్నారు.సోమవారం మండలంలోని దూది వెంకటాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్ తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. మరియు నేమిల,పారుపల్లి, బొందుగుల,జాల,కొత్త జాల,సింగారం,పాము కుంట,కుర్రారం గ్రామపంచాయతీలను సందర్శించి ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పరిశీలించరు. ఉదయం పూట పంచాయతీ కార్యదర్శులు మధ్యాహ్నం ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొన్నారు.

## శాంతినగర్ శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో నూతన కమిటీ ఏర్పాటు



మిర్యాలగూడ నవంబర్ 6 (నిజం న్యూస్)

శాంతినగర్ ఎన్ఎస్పి క్యాంపు శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో నూతన ఆలయ కమిటీని ఏర్పరచడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాస్, నూతన అధ్యక్షుడిగా గొల్ల గోపి సాయిలు, ఉపాధ్యక్షుడిగా గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇటువంటి రవీందర్ నియమితులయ్యారు. సలహాదారులుగా లక్ష్మమ్మ, ఉప్పల నారాయణ, జలగం వసంత్, పలుగుబెల్లి మట్టయ్య, కంచుకట్ల శ్రీనివాస్, గుర్రం గోవర్ధన్, గోనుగుంట్ల మాధవరావు, జనార్ధన్, చామల సైదులు వంటి ప్రముఖులు ఈ కమిటీకి మద్దతు ఇవ్వడం జరిగింది.కమిటీ సభ్యులుగా గార్లపాటి పావని, మందడి కవిత, స్రవంతి, ఈ విజయలక్ష్మి, పి విజయ, ఆరాధ్య, హేమ, కళమ్మ, సైదాచారి, చిట్టిపోలు సీతారామయ్య, కొప్పోజు రాము, ఉప్పు రమేష్, విష్ణు, తాటి శ్రీనివాస్, అంజయ్య, ఆంజనేయులు, రాజు, వేలాద్రి వంటివారు నియమితులయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు, పొదల వెంకన్న, సత్యం, ఉదయభాస్కర్, పొదిలి శ్రీనివాస్ 28వ వార్డు ఇంచార్జ్ బలుగూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు వంటి అంశాలపై చర్చించబడింది.

## సోనియా అల్లుడి కోసమే మూసి సుందరీకరణ ప్రాజెక్టు.. కాసం వెంకటేశ్వర్లు



యాదగిరిగుట్ట,నవంబర్6(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి ముఖ్యమంత్రి హోదాలో రావడం హర్షనీయం అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. యాదగిరిగుట్టకు రానున్న సిఎం రేవంత్ రెడ్డి ఇక్కడి ప్రాంతానికి ఏం చేస్తారో కూడా స్పష్టంగా హామీ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ హయాంలో గుట్టపైన అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ నేతలు ఆ అవినీతిపై ఇప్పటివరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదో తెలపాలన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా షాపులు ఇండ్లు కోల్పోయిన వారికి ఇంతవరకూ ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని వారికి కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యాదగిరిగుట్ట అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎన్నికల హామీలలో భాగంగా పట్టణంలోని బ్రిడ్జిని తొలగిస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకూ చర్యలు తీసుకోలేదని అన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కార్యదర్శి కాదురి అచ్చయ్య, రాష్ట్ర సెల్. మెంబర్ రచ్చ శ్రీను ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పక్కిరు రాజేందర్ రెడ్డి కర్రె ప్రవీణ్, ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, లెంకల్పల్లి శ్రీనివాస్, పలుగుల సురేష్, మందోజు నరేష్, వాల్మీకి అజయ్, బూడిద నవీన్, దోమట నరేష్, కర్రె శ్యామ్, గడ్డమీది శ్రీకాంత్, కర్రె లక్ష్మయ్య, వంగ శ్రీకాంత్, భోగ అజయ్,పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ అభిమాని ఆర్థిక సహాయం



చౌటుప్పల్,నవంబర్ 6(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజి గూడెం 2వార్డు కు చెందిన పోలేపల్లి బాలమణి ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందడంతో ప్రముఖ సినీ హీరో మరియు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమాని సుంకరమోని శ్యాంప్రసాద్ వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని మృతురాలి కుమారుడు రాంప్రసాద్ కు 10,000/- పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షులు తొర్పునూరి లింగస్వామి,మారుపాక సత్తయ్య,పెద్దగోని జంగయ్య,బాతరాజు దశరథ,మట్టపల్లి యాదగిరి, శ్రీమన్నారాయణ,నల్ల చంద్రశేఖర్, రమేష్,నరేష్,శ్రీను, లింగస్వామి,ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నేత లింగంగౌడ్ ప్రత్యేక పూజతో కులగణన కుటుంబ సర్వే విజయవంతం కావాలని ఆకాంక్ష



మిర్యాలగూడ నవంబర్ 6 (నిజం న్యూస్)

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి నుంచి ప్రారంభమైన సమగ్ర కుటుంబ కులగణన సర్వే విజయవంతంగా జరిగేందుకు ఆటంకాలు రాకుండా చేయాలని ఆయన ప్రార్థన చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ, "బీసీల లెక్కలు తేలితేనే వారికి రావాల్సిన వాటా, హక్కులు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు వంటి అనేక రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి. బీసీలకు కోట కేటాయించాలంటే బీసీల డేటా అవసరం. ఈ సర్వే ద్వారా బీసీలకు అత్యుత్తమ ఫలితాలు అందించేందుకు ఉపయోగపడుతుంది" అని చెప్పారు.

తెరసిన దశాబ్దకాలంగా బీసీ ఉద్యమం, దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలని ఆందోళనలు చేసిన నేపథ్యంలో, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో హర్షకరమని లింగంగౌడ్ అన్నారు. "ఈ సర్వే సమగ్రంగా, స్పష్టంగా లెక్కించాలి" అని ఆయన కోరారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమ్మాన్




మిర్యాలగూడ నవంబర్ 6 (నిజం న్యూస్)

శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పునః ప్రతిష్టాపన మహోత్సవం తిరుమలగిరి సాగర్ మండలం,అల్వాల గ్రామంలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది... నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,అల్వాల గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పునః ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది... ఈరోజు అనగా బుధవారం దేవాలయం నందు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారి దివ్య ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది....ఈ కార్యక్రమంలో భాగంగా పురోహితులు కాటేపల్లి తిమ్మయ్య శాస్త్రి గారి ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది...ఆలయ ధర్మకర్తలు అనగా మన అల్వాల గ్రామ ప్రజలు జీర్ణోద్ధరణ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం బుసిరెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ యంపిపి, తిరుమలనాధ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, పల్ రెడ్డి లక్ష్మారెడ్డి, పల్ రెడ్డి నరసింహారెడ్డి,పల్ రెడ్డి సదాశివ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,పల్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, పల్ రెడ్డి శ్రీనివాస రెడ్డి,అల్వాల మాజీ సర్పంచ్ మరియు అల్వాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## ఏస్ బాండ్ కంపెనీ ఉత్పత్తులపై మేస్త్రీలకు అవగాహన సదస్సు



చౌటుప్పల్,నవంబర్ 6(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హరిహర ఎంటర్ప్రైజెస్ టైల్స్ షాప్ నందు బుధవారం సాయంత్రం ఏస్ బాండ్ కంపెనీ ఉత్పత్తులపై కంపెనీ ప్రతినిధులు చౌటుప్పల్ లోని టైల్స్ అండ్ గ్రానైట్ మేస్త్రీలకు ఏస్ బాండ్ కంపెనీ ఉత్పత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ వి.కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టైల్స్ మరియు గ్రానైట్ ఫిట్టింగ్ లలో ఏస్ బాండ్ కంపెనీ ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల టైల్స్,గ్రానైట్ ల నాణ్యత మరియు జీవితకాలం పెరగడమే కాకుండా ఇంటి యజమానులకు కూడా సరసమైన ధరల్లోనే అందిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి దిలీప్ కుమార్, హరిహర ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు ఉష్కాగుల శ్రీశైలం గౌడ్,చౌటుప్పల్ టైల్స్ అండ్ గ్రానైట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భగవంత్, ఉపాధ్యక్షులు తుమ్మల ప్రభాకర్ రెడ్డి,కడ్తాల కిషన్,కడ్తాల కిషోర్,ఎస్ కే షరీఫ్,ఎం.ఖాదర్,వీర ప్రసాద్,కడ్తాల యాదగిరి,గోలి శోభన్ బాబు,ఇట్టగొని శ్రీనివాస్,ఇమ్రాన్, టి.ఆంజనేయులు,బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి కొనసాగుతున్న సర్వేను పరిశీలిస్తున్న అధికారులు.



సమగ్ర సర్వేలో ఎటువటి తప్పులు లేకుండా చూడాలి.

మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్.

నేరేడుచర్లనవంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ అన్నారు. సమగ్ర సర్వేలో భాగంగా బుధవారం మండలంలోని చిల్లేపల్లిలో ఇంటింటికి అతికిస్తున్న సర్వే పోస్టర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో ఎన్యూమరేటర్లు సర్వే చేపడుతున్నారని. సర్వేలో భాగంగా తొలత ఇంటింటికి సర్వే పోస్టర్లను అంటిస్తున్నట్లు తెలిపారు. ఇంటి యజమాని నుంచి ఎన్యూమరేటర్లు పూర్తిస్థాయి సమాచారం చేకరించి ఎటువంటి తప్పులు లేకుండా దరఖాస్తును నింపి పకడ్బందీ నివేదికను అందజేయాలని కోరారు. ఆయన వెంట తాసీల్దార్ సైదులు, ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, సూపర్వైజర్లు, ఎన్యూమరేట్లు ఉన్నారు.

## వరి కోత మిషన్లు కొరత సృష్టిస్తున్న ఏజెంట్లు



సీజన్ కు ఒక రేటు పెంచుతున్న ఏజెంట్లు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు.

మండల కిసాన్ సేల్ ధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి

నేరేడుచర్ల నవంబర్ 6 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలంలో వరి పొలాలు కోతకు వచ్చే సమయంలో ఏజెంట్లు వరి కోత మిషన్ల అధిక రేట్లు చేపడుతున్నారని మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీకార్యాలయంసమావేశంలో మాట్లాడుతూ వరి పొలం కోతకు గంటకు 3000 నుంచి 3500 అధిక రేట్లు నిర్ణయిస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు పోయిన రబీ సీజన్ కి 3200 ఉండగా ఇప్పుడు 3500 చేస్తున్నారు అని రైతులు ఆందోళనచెందుతున్నారు రైతులకు చైన్ మిషన్ ట్రాక్ మిషన్ కి ఒక రేటు అని ఏజెంట్లు సిండికేట్ అయి వరి కోత మిషన్ల కొరత సృష్టిస్తూ రైతులను ఇబ్బంది పెడుతూ తీరా పొలాలు కోసేముందుగా రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారు అసలే రైతులు తుఫాను ప్రభావంతో పొలాలు పడితే వంట సరిగా పండక రైతులు ఇబ్బంది పడుతున్నారు వారికి తగ్గట్టు వరి కోత మిషన్లు యజమానులు ఏజెంట్లు ద్వారా అధిక రేట్లు పెంచుతూ రైతులు నష్టపరుస్తున్నారు ఎవరేమైనా రేటు తక్కువ చేయమంటే నా దగ్గర బండ్లు లేవని ఏజెంట్లు తెలుపుతున్నారు ఏమి చేసేది లేక అధికారులకు చెప్పుకోలేక ఏజెంట్లు మధ్యలో రైతులునలిగిపోతున్నారు. రైతులు పొలాలు తూరిపోతాయని వర్షాలు వస్తే పడిపోతాయని ఎంత రేట్ అయినా పొలాలు కోపిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి వరి కోత మిషన్ల రేట్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## నవగ్రాహాలు ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి.



అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు శ్రీను.

నేరేడుచర్ల నవంబర్ 6 ( నిజం చెపుతాం న్యూస్):

హైదరాబాద్ లోని శంషాబాద్ మున్సిపాలిటీలోని హనుమాన్ టెంపుల్లో నవగ్రహాలు ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురుస్వామి డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు బుధవారం నేరేడుచర్ల అయ్యప్ప ఆలయం ఏదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా చిన్నపల్లి శ్రీను మాట్లాడుతూ హిందూ దేవాలయాల మీద రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ప్రభుత్వం చొరవతీసుకొని దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూరు వెంకటేశ్వర్లు, అయిల శ్రీను, చిట్యాల శ్రీను, అయ్య స్వామి, ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ...

నేరేడుచర్ల నవంబర్ 6 ( నిజం చెపుతాం న్యూస్):



నేరేడుచర్ల పట్టణ మున్నూరుకాపు కార్తీక మాస వనభోజన కార్యక్రమం నవంబర్ 24 వ తారీఖున నిర్వహించుకోవాలని మున్నూరుకాపు పట్టణ అధ్యక్షులు అంబడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఇట్టి వనభోజన కార్యక్రమానికి నేరేడుచర్ల పట్టణం లోని మున్నూరుకాపు కుల బంధువులందరూ కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరినారు.ఈ కార్యక్రమంలో ధూళిపాల ధనుంజయ నాయుడు,బాల వెంకటేశ్వర్లు,కోరాటి రామకృష్ణ,వెన్నం సురేష్,ఎడ్ల వీరయ్య,కటూరి మహేష్,జంపాల రాకేష్,తాళ్లూరి రంగయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ కు ఘన సన్మానం




తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 6 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సై గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రుద్రకాంతి కుమారని బుధవారం మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీర నాయక్, ఉల్లేందుల వెంకన్న, రవి నాయక్, ప్రవీణ్, ఛాంప్ల, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు....

## దిన కూలీల వేతనాలు పెంచాలని టి ఎస్ టి యు సి ఆధ్వర్యంలోడిమాండ్ చేసినారు



హుజూర్ నగర్ నవంబర్ 6 నిజం చెపుతాం

ఈనాడు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు లో రోజు వారిగా పని చేసి దీన కూలీలకు వేతనాలు కూలి పెంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లర్లు ని కోరారు రైస్ మిల్లర్స్ ఏరియా లో దిన కూలీల జనరల్ బాడీ సమావేశం సామల కోటమ్మ చింతల ఎంకమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రోషపతి మాట్లాడుతూ రైసుమిల్లర్స్ తో గతంలో చేసుకున్న అగ్రిమెంట్ రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 2024 నాటికి పూర్తి అవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకో నుటకు మిల్లర్స్ అసోసియేషన్ కి డిమాండ్స్ కోరికల పత్రాన్ని ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది గతంలో ఉన్న కూలి పై 50% పెంచాలని అలవెన్సులు పెంచాలని వీటితోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారుఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ నాయకులు జోగి వెంకన్న దిన కూలీల యూనియన్ అధ్యక్షురాలు సాముల కోటమ్మ చింతల వెంకమ్మ మంగమ్మ బుజ్జి స్వరూప నాగమణి సునీత కోటేశ్వరి చంద్రకళ సుజాత రమణ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి ఐకెపి కేంద్రాన్ని పరిశీలించినమండల ప్రత్యేక అధికారి ప్రసాద్



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 6 నిజం చెబుతాం:

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అదనంగా హమాలీలను నియమించుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూర్యాపేట జిల్లా సివిల్ సప్లై అధికారి మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తహసీల్దార్ లాలునాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తో కలిసి బుధవారం పరిశీలించారు. తేమ, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమశాతం కొలవాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా చూడాలని తెలిపారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని రిజిష్టర్ లో సీరియల్ రాసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, ట్యాబ్ ఆపరేటర్ స్వరూప, విబికే పేర్ల గీతారాణి, నిర్వాహకులు శైలజ, చంద్రకళ, లలితమ్మ, రైతులు నాగయ్య, యలమంచి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా దగ్గుపాటి బాబురావు



హుజూర్ నగర్ నవంబర్ 6 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని కౌడిన్య ఫంక్షన్ హాల్ నందు బుధవారం మాల మహానాడు రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగినది. ఇట్టి సదస్సుకు మాల మహానాడు జాతీయ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరైనారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వీర్జాల వేణు బలరాం అధ్యక్షతన హుజూర్ నగర్ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ గా దగ్గుపాటి బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ జెఎసి సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ముక్తకంఠంతో ఖండించారు. రాష్ట్ర నాయకులు ఎర్రమల రాములు, తాళ్లమల్ల హుస్సేన్, పోతుల జ్ఞానయ్య, నరసింహారావు, బెంజిమెన్ శ్రీను, కోల్లపూడి దయాకర్, రాములు, మాజీ ఎంపీపీ నిర్మల సైదులు, పున్నయ్య, నరేందర్, కామళ్ల క్రాంతి, కోటమ్మ, భిక్షంసావిత్రి, రాములు, అరుణ్. దశరథ, హరీష్, వినోద్, కిషోర్, బాబు, అరుణ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, ప్రవీణం, రవి, జాన్, బిక్షం,తదితరులు పాల్గొన్నారు

# మన్సూర్ దశదినకర్మలో పాల్గొన్న బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



గుజ్జ యుగంధర్ రావు.

తుంగతుర్తి పదవిని నవంబర్ 6 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలం గుడితండ మాజీ ఎంపీటీసీ భర్త బీ ఆర్ఎస్ నాయకులు గుగులోతు మల్సూర్ దశ దిన ఖర్మ సందర్బంగా హాజరై నివాళి అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంందర్ రావు .తధనంతరం గానుగుబండలో టిఆర్ఎస్ నాయకులు ప్రజాపక్షం విలేకరి గుండాగానీ సూర్యప్రకాష్ తల్లి చనిపోయినందనవారి చిత్రపటానికి నివాళి అర్పించినారు వారి వెంట పాల్గొన్న తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య.. నాయకులు తునికి సాయిలు.. గుండాగానీ రాములుగౌడ్ గుండాగానీ దుర్గయ్య.. వీరన్న. శ్రీను. శ్రీహరి. గోపగాని వెంకన్న.తదితరులు

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 6 నిజం చెబుతాం

మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు గార్లపాటి చంద్రారెడ్డి కుమారుడు గార్లపాటి అరవింద్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన కొండపర్తి గోపయ్యచారి తండ్రి కొండపర్తి సత్యనారాయణచారి, మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన మండాది రమేష్ తల్లి మండాది మల్లమ్మ మృతి చెందగా బుధవారం వారి గృహాలకు మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ విచ్చేసి మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పిఎసిఎస్ చైర్మన్ లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, షేక్ భాష, తూముల ఇంద్రసేనారావు, మండల నాయకులు రామినేని కృష్ణయ్య, జూలకంటి వెంకటరెడ్డి, బాదే ధర్మయ్య, చెన్ను శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకన్న, బిట్టు నాగేశ్వరావు, ధనియాకుల సత్యనారాయణ, కేశిరెడ్డి రాంకోటిరెడ్డి, పొదిల నాగార్జున, ఎగ్గడి మురళి, దాచేపల్లి సుధాకర్, మీసాల లచ్చయ్య, మీసాల లింగయ్య, నల్లపు శ్రీనివాస్, దాచేపల్లి సుధాకర్, రణపంగ సైదులు, రణపంగ నరసయ్య, రణపంగ దుర్గయ్య, మామిడి నవీన్, బట్టిపల్లి మధు, వెంకన్న, గుండు మణిదీప్, నూకల వెంకన్న, సలిగంటి సీతారాములు, మృతుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవములో పాల్గొన్న శీలం సైదులు యాదవ్



మోతె నవ%శీ%బర్ 6 నిజంచెప్పుతాం

శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు మోతె మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన కట్ల నగేష్ హారిక ల కుమారుడు, కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవంలో టిఆర్ఎస్ మోతె మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పెరుగు లింగయ్య యాదవ్,కిత వీర శేఖర్,ఈడబోయిన గురవయ్య, పోలిశెట్టి శ్రీను, పాల్గొన్నారు .

# సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి





పెన్ పహాడ్ నవంబర్ 6 నిజం చెపుతాం:

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని అనంతారం, సింగారెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఎన్యుమరెటర్లు ఎవరి ఇల్లులు వదలకుండా అన్ని ఇల్లులు సర్వే చేయాలని అన్నారు. ఎవరైనా సమయానికి లేకపోతే రెండవ సారి వెళ్లి సర్వే చేయాలని అన్నారు. డబుల్ ఎంట్రీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లాకుల కేటాయింపులు చూసుకోవాలని అన్నారు. ఈ ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి రవి, ఏపిఎం అజయ్ నాయక్, ఏపిఓ రవి, ఎంపీఓ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఎన్యుమరెటర్లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి ఏ పని చేసిన చదువు, విజ్ఞానం ఎంతో ముఖ్యం.. . డా,, పెండెం కృష్ణ కుమార్



పెన్ పహాడ్ నవంబర్ 6 నిజం చెపుతాం

మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుత భారత దేశ రాష్ట్రపతి గౌరవనీయులు శ్రీమతి ద్రౌపది మురుము పిలుపు మేరకు రాష్ట్రపతి భవన్ లో ప్రత్యేక సమావేశమై ప్రశంసలు పొంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, సమాజ సేవకులు, రచయిత డా,, పెండెం కృష్ణ కుమార్ సింగిరెడ్డిపాలెం పెన్ పహాడ్ మండలం)లోని ప్రాథమిక పరిషత్ ఉన్నత పాఠశాలకు అనేక దేశ నాయకుల, సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ, బాలల దినోత్సవ నెహ్రూ, శ్రీనివాస రామానుజన్, సావిత్రిబాయి పూలే చిత్రపటాలు, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్ , ఆట వస్తువులు వాలీబాల్, క్రికెట్ బ్యాట్, బాల్, స్కిప్పింగ్ రోప్స్, మల్టిపుల్ చెస్ గేమ్, వరల్డ్, ఇండియా మ్యాప్స్, గోడ గడియారం,విటమిన్ సి టాబ్లెట్లు, మరియు క్లాత్ బాగ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులుోల్లేద్దు నరేందర్నల్ల శ్రీనివాసులు, సరిత, ప్రమీల పాల్గొన్నారు.

# కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మొదటి రోజు అన్నదాన కార్యక్రమం.



కోదాడ, నవంబర్ 06(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఈ ం ్లో జు ప్రారంభించారు. కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అభిషేకం అనంతరం స్వామివారిని పల్లకి సేవలో ఊరేగించారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న శివాలయంలో 12 జ్యోతిర్లింగాలు కలవు. కార్తీక మాసం సందర్భంగా శివలింగానికి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు మొదటిరోజు అన్నదాతలు ఇమ్మడి రమేష్ దంపతులు, సుంకర నాగేశ్వరరావు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 650 మంది అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రేపాల ప్రసాద్ రావు, చల్లా రామ్మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, దంతాల నాగయ్య, సురభి నరసయ్య, లక్ష్మీనారాయణ, సోమేశ్వరరావు,సుబ్బిశెట్టి స్వామి,ఓరుగంటి శ్రీను, గడియారం శ్రీను స్వామి, సత్యం స్వామి, రామనాథ స్వామి, సైదులు స్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# కులగణన చేయటం చారిత్రాత్మక నిర్ణయం

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 6 నిజం చెపుతాం న్యూస్

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల గణన చేపట్టి కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసేలా కులగణన ప్రక్రియను చేపట్టడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా అన్నారు. బీసీ డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయటాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, ఎడ్లవీరమల్లు గంగా భవాని, విద్య జ్యోతి కరుణాకర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల రమేష్ నాయుడు, నేరేళ్లమధు, ఫారూఖ్, బంటు చొక్కయ్య గౌడ్, యాట ఉపేందర్, ధర్మా, కరుణాకర్ రెడ్డి, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన.



కోదాడ, నవంబర్ 06(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట తమకు ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు. మౌలిక వసతులు కల్పించి ఇండ్లకు పట్టాలు మంజూరు చేసి సొంతింటి కల నిజం చేయాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట డిఏఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రావణ్ ఆందోళనలో పాల్గొని మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 560 మంది లబ్ధిదారులకు కల్పించిన ఇండ్ల కు పట్టాలు కల్పించాలని. మౌలిక వసతులు కల్పించి వారికి సొంతింటి కల నిజమయ్యే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని పేదలకు ఇండ్ల పట్టాలు అందిస్తారనుకుంటే అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే కిరాయిలు కట్టుకోలేక అప్పులపాలై జీవనం గడుపుతున్న ఈ పేద ప్రజలను గుర్తించి దీనిపై తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడుకు ఘన సన్మానం




సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 6 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేటలోని జిల్లా సిపిఐ కార్యాలయం, బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో ఇటీవల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ధూళిపాళ ధనుంజయ నాయుడును సిపిఐ జాతీయ సమితి సభ్యులు మునుగోడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గన్నా చంద్రశేఖర్ జిల్లా సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ బెజవాడ వెంకటేశ్వర్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యేసు రత్నం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి గుండు వెంకటేశ్వర్లు పోకల వెంకటేశ్వర్లు దేవర మల్లేశ్వరి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, తదితరులు ఘనంగా సన్మానించారు

# సైబర్ మోసాలపై సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమం.

పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ సెల్ పనిచేస్తుంది.

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 6 నిజం చెపుతాం న్యూస్

సైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పబ్లిక్ క్లబ్ నందు సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ వారు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సెల్ డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్నెట్ టెక్నాలజీ బాగా పెరిగిపోయి ప్రతి ఒక్కరికి అందుబాటులో స్మార్ట్ మొబైల్స్ అలాగే ఇంటర్నెట్ అలాగే ఐ పాడ్స్ అందుబాటులో ఉంటు న్నాయి. నగదు బదిలీలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్క వినియోగదారుడు కూడా ఇంటర్నెట్ పై ఆధారపడినారు. ప్రతిరోజు చాలా లావాదేవీలను వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్ల ద్వారా వినియోగదారులు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో చాలా రకాలుగా సైబర్ మోసాలకు గురవుతూ ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని డిఎస్పీ తెలిపారు. సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై గోపికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# హైదరాబాద్ రేంజ్ లో సూర్యాపేటలో చికెన్ దమ్ బిర్యాని

– సూర్యాపేటలో హైదరాబాద్ దమ్ బిర్యాని సెంటర్ ప్రారంభం

ప్రారంభ ఆఫర్ గా రూ 50 కే చికెన్ దమ్ బిర్యాని

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 6 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రేంజ్ లో చికెన్ దమ్ బిర్యాని అందించేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్డులో హైదరాబాద్ దమ్ బిర్యాని సెంటర్ బుధవారం ప్రారంభమైంది. హైదరాబాద్ దమ్ బిర్యాని సెంటర్ ను ముఖ్య అతిథి మాన్ సింగ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అజ్మీర సురేష్ మాట్లాడుతూ హైదరాబాద్ రుచికి దీటుగా సూర్యాపేటలోనే హైదరాబాద్ చికెన్ దమ్ బిర్యానీని తక్కువ ధరలో అందిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ ఆఫర్గా రూ 50కే చికెన్ దమ్ బిర్యాని అందించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు రూ 79కి సింగిల్ పీస్, రూ 99 కి అన్లిమిటెడ్ దమ్ బిర్యాని అందించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ దమ్ బిర్యాని సెంటర్ ను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సందర్శించి దమ్ బిర్యాని రుచిని ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సైదమ్మ, రాజేశ్వరి, సత్యనారాయణ, రవి నాయక్, జితేందర్ రెడ్డి, రాజేష్, శివ, బిక్షం, నరేష్, రవీందర్, శరత్, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వివాహిత పై ఆర్ఎంపీ హత్యాయత్నం

కోదాడ, నవంబర్ 06(నిజం చెపుతాం)

వివాహితపై ఆర్ఎంపి లైంగికంగా లొంగక పోవడంతో హత్యాయత్నం చేసిన ఘటన కోదాడ పట్టణంలో చోటు చేసుకున్నది. బుధవారం కోదాడ సీఐ రాము పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ కి చెందిన శివగామి రేణుక వైద్య పరీక్షలు నిమిత్తం పట్టణంలోని నయా నగర్ లో ఉంటున్న కొండపల్లి బాబు వద్దకు రావడం జరిగినది. ఇదే అదనుగ భావించిన ఆర్.ఎం.పి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయమై రేణుక భర్త ఆర్ఎంపీని అనేకసార్లు ప్రవర్తన మార్చుకోమని హెచ్చరించిన రేణుక ఒంటరిగా ంఉన్న సమయంలో ఆర్.ఎం.పి బాబు లైంగికంగా అనుభవించడానికి ప్రయత్నం చేయగా ఆమె తిరస్కరించడంతో తన వద్ద తెచ్చుకున్న కత్తితో ఆమెను గొంతు కోసి చంపడానికి ప్రయత్నం చేశాడు. అక్కడే ఉన్న రేణుక భర్త సతీష్ అడ్డుకోగా అక్కడ నుంచి పారిపోయాడు. బాధితురాలు రేణుకను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రి నుండి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. రేణుక భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు కొండపల్లి బాబుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సూపర్ బజార్ విస్తరణకు చర్యలు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ, నిజం ప్రతినిధి నవంబర్ 6:-...

కాకినాడలో ప్రతిష్టాత్మక సూపర్ బజార్ విస్తరణలో భాగంగా కాకినాడ రైతు బజార్లో ఉన్న స్టాల్ను తిరిగి పునరుద్ధరించేందుకు డైరీ ఫారం సెంటర్, అలాగే జగన్నాధపురంలో మరో స్టాళ్ళను తెరిచేందుకు సమావేశం నిర్ణయించినట్లు సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ తెలిపారు. బుధవారం సూపర్ బజార్ పాలకవర్గ సమావేశం ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజార్ ఫార్మసీ స్టోర్ వద్ద ఒక డాక్టర్ను ఉంచి తమ సహకార వినియోగదారులు ఆరోగ్య సేవ చేసేందుకు, కాకినాడ ప్రజల ఆరోగ్యంగా ఉండేందుకు శుద్ధమైన మంచినీటిని సరఫరా చేసేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే మెయిన్ రోడ్లో ఉన్న సూపర్ బజార్ సముదాయానికి దుకాణదారులు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారని దాన్ని వేసేందుకు తీర్మానించామన్నారు. వ్యాపార పోటీని తట్టుకునే విధంగా లాభాలను పెంచేందుకు కృషి చేస్తానని చైర్మన్ ఆదినారాయణ తెలిపారు. ఈ సమావేశంలో సీఈవో వి శివాజీ గణేష్, వైస్ చైర్మన్ వరిపల్లి కృష్ణవేణి, డైరెక్టర్లు మన్నే నాగేశ్వరరావు, యాళ్ల పట్టాభిరామయ్య, బత్తిన పైడిరాజు, ముమ్మిడి పవన్ కుమార్, డివివి ప్రసాద్, బి బాలకృష్ణ, డివి ఆదినారాయణలు పాల్గొన్నారు.

## అత్యాధునిక పరికరాలతో లాభాపేక్ష సేవలు




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ, నిజం ప్రతినిధి నవంబర్ 6:-%

% అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్న డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ సేవలు మరువలేనివని. పలువురు వ్యాఖ్యానించారు. బుధవారం బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్లో బాదం సత్యనారాయణ మూర్తి, సావిత్రి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బాదం శ్రీనివాసు, లక్ష్మి దంపతులు 8 లక్షల రూపాయలు విలువైన ఫుల్లీ ఆటోమేటిక్ ఏమో హార్మోనిస్ హెచర్ మిషన్ను విరాళంగా ఇచ్చి వారే ప్రారంభించారు. ఈ సందర్భంగా బాదం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అత్యాధునిక పరికరంతో థైరాయిడ్, విటమిన్స్, కార్డియార్, రూబెల్లా మొదలైన రెండు వందల పదకొండు (211) రకాల రక్త పరిక్షలు చాలా వేగవంతంగా మెరుగైన ఫలితాలతో ఎక్కువ మందికి సేవలిందించ వచ్చనే ఉద్దేశ్యంతో ఈ పరికరాన్ని విరాళంగా ఇవ్వమైందన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు బాదం బాలకృష్ణ బాదం సుందరరావు, బాదం నాగేశ్వరరావు, బాదం సురేంద్రబాబు డిపిఆర్ స్వామి, పైడా వెంకట నారాయణ, దంగేటి సుబ్రహ్మణ్యం, నాయుడు, అర్ వి రమణమూర్తి, ఎఎఆర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## గుంతల రోడ్డుకు మోక్షం లభించేనా?



అధికారులు ఇటువైపు కొంచం చూడండి

ఆదోని నవంబర్ 06 (నిజం చెబుతాం) ఎమ్మిగనూరు హైవే రోడ్డు నుండి కపటి మీదుగా పెద్ద కడుబూరుకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అద్వానంగా తయారయ్యింది గత ప్రభుత్వంలో డబుల్ రోడ్డు మంజూరు అయ్యిందంటూ అనేక సార్లు సర్వేలు నిర్వహించి ప్రచారం జరిగింది కానీ ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు ఏది వాస్తవమో ఏది అవస్తావమో ప్రజలకు అర్థం కాని పరిస్థితి లో ఉంది రోజు వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయి ముఖ్యంగా ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికుల వెన్నుపూసలు విరిగిపోతున్నాయి వాహనదారులు గుంతలు తప్పించే ప్రయత్నంలో ఎప్పుడు

ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం భయంతో ప్రయాణికులు చాలా ఆందోళనలకు గురవుతున్నారు గత సంవత్సరంలో రెండు మూడు ఆటోలు సైతం రోడ్డు ప్రమాదానికి గురై ప్ర%౫ళి6:16 ్రావీ, 11/6/2024ఠ% ం91 72071 06434: రిపోర్టర్స్ అందరికీ స్పష్టంగా అర్థమయ్యేలా చెపుతున్నాం.మన పేపర్ నడపడానికి ఎడిటర్ గారు ఎంతో కష్టపడి పని చేస్తున్నారు.నెలకు 500 మీకు పంపించండి ఎన్ని సార్లు ఆడుతున్నా మీరు పంపించకపోవడం చాలా చాలా బాధాకరం.ఇప్పుడు సర్ ఫోన్ పే కు పంపించిన వారే మా పేపర్ రిపోర్టర్స్ గా ఉంటారు.మీకు అన్ని విధాలా సపోర్ట్ చేస్తాం .ప్లీజ్ అర్జెంట్ మీరు చేస్తున్న పేమెంట్ ఫోటో గ్రూపులో పోస్ట్ చేయండి.

## నేటి నుంచి జిమ్నాస్టిక్స్ పోటీలు



కాకినాడ, నవంబర్ 6 (నిజం ప్రతినిధి):

జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడలో 7 నుంచి 9 వ తేదీ వరకు 68వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా ఎస్ జి ఎఫ్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు నిర్వహించుచున్నట్లు ఎస్ జి ఎఫ్ అండర్ -14 ,17 జిల్లా కార్యదర్శి లంకా జార్జి బుధవారం తెలిపారు అండర్- 14, 17, 19 విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో జిమ్నాస్టిక్స్ హాల్లో నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 250 మంది క్రీడాకారులు హాజరవుతారు అన్నారు. వీరందరికీ డీఎస్ఏలో వసతి ఏర్పాటు చేశామన్నారు.

## మోడల్ ప్రవర్తనా నియమావళి నవంబర్ నలుగు నుంచి అమలు



జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

నిజం చెపుతాం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబర్ 6: తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలికి ఉప ఎన్నికల సందర్భంగా మోడల్ ప్రవర్తనా నియమావళి రంపచోడవరం మరియు చింతూరు డివిజన్లుకు నవంబర్ నలుగు నుంచి అమలు లో వుంది అని జిల్లా కలెక్టర్ భుదవరం ఒక ప్రకటన లో తెలిపేరు. మండల స్థాయి బృందాలను %వీజజ% (ఎంసిసి)మరియు బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ సమావేశాల వీడియో కవరేజీ కోసం మరియు సందర్శనలను రికార్డ్ చేయడానికి ప్రత్యేక వీడియో బృందాలను పర్యవేక్షించడానికి నియమించబడ్డారుని తెలిపారు. మంత్రులు మరియు ఇతర ముఖ్యమైన రాజకీయ కార్యదర్శులు మరియు అదే రోజు సాయంత్రం వీడియో రికార్డింగ్ని చూసి, ఏదైనా ఉల్లంఘన జరిగితే ఉన్నత ఆర్వో /ఏఆర్ %=ూ/ూ=ూ% మరియు ఇతర సంబంధిత అధికారులకు నివేదించాలిని తెలిపారు.

## పంచాయతీ నిధులు దుర్వినియోగంపై అధికారులు దర్యాప్తు చెయ్యకపోతే మంత్రి దృష్టికి తీసుకెళ్తాం



గంగులయ్య సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరిన జీ.కే వీధి జనసేన మండల కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి

- జర్రెల పంచాయితీ నిధుల నిగ్గు తేల్చాలని 12 మంది వార్డుసభ్యులు డిమాండ్.

నిజం చెపుతాం గూడెం కొత్త వీధి మండలం ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 6

మండలంలోని జర్రెల పంచాయతీలో 14వ ఆర్థిక సంఘం జనరల్ఫండ్ నిధులను మొత్తం 3,60,000 రూపాయల నిధులను కార్యదర్శి,

సర్పంచ్ కలిసి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని జర్రెల పంచాయితీ గ్రామ వార్డు సభ్యులు,జనసేన మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి అన్నారు.వార్డ్ సభ్యుడు పోత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ డ్రైనేజీ పనులు చేపట్టకుండా బిల్లులు మార్చాలని,రెండు రచ్చబండ నిర్మాణా వ్యయం 5.200000 రూప లతో నాణ్యత ప్రమాణం పాటించకుండా నిర్మాణం చేపట్టి రెండు నెలలకే కూలిపోవడం జరిగిందన్నారు.జల జీవన్ మిషన్ పనులు చేయకుండానే బిల్లులు మార్చారన్నారు. ఈ అభియోగాలపై స్పందనలో ఫిర్యాదు చేయగా తూతూ మంత్రంగా డి డి ఓ వచ్చి విచారణ చేపట్టడం సరైనది కాదని వార్డు సభ్యులు పేర్కొన్నారు. జర్రెల పంచాయతీలో పనుల జరగకుండానే జరిగినట్లు తీర్మానాలు చేసి చూపించి నిధుల స్వాహా చేశారనీ జిల్లా కలెక్టర్,పంచాయతీరాజ్ శాఖ అధికారులు దీని పై సమగ్ర దర్యాప్తు జరిపి నిగ్గు తేల్చాలని గ్రామ వార్డు మెంబర్స్ డిమాండ్ చేశారు.ఈ అభియోగంపై త్వరలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ ని అరకు పాడేరు ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య అధ్యక్షతన తీసుకుంటున్నామని గిరిజన గ్రామాలు అభివృద్ధి కాకపోవడానికి ఇవే నిదర్శనం అని తెలియపరిచేందుకు 12 మంది వార్డు సభ్యులు తరలి వెళ్ళనున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సభ్యులు భగవాన్,చిన్నతల్లి, కుమారి,విజయలక్ష్మి, కొండబాబు, వెంకటరావు,సలోమి, నూకలమ్మ,గంగూబై, సుబ్బారావు,ఆనందరావు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అవగాహన



జాయింట్ కలెక్టర్ డా.

ఎం. జె. అభిషేక్ గౌడ

నిజం చెపుతాం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 6 : ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ నిర్వహణపై బుధ వారం ఒక రోజు వర్క్షాపు నిర్వహించారు. అర్జీలను ఆన్లైన్ నమోదు, ఎండార్సుమెంటు వేయడం వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి. జి. ఆర్. ఎస్. వెబ్సైట్లో నమోదు చేసిన ఫిర్యాదులను మూడు దశలలో ఆడిట్ చేయడం జరుగుతుందన్నారు. వెబ్సైట్ను ప్రతీ రోజు ఉదయం సాయంత్రం అధికారులు పరిశీలించి ఫిర్యాదు తమ శాఖకు చెందినదా లేదా అని పరిశీలించి తగిన పరిష్కారం చేయాలని చెప్పారు. అర్జీలపై సక్రమంగా ఎండార్సుమెంటు వేయాలని స్పష్టం చేసారు. ఫిర్యాదు అందిన తరువాత నిర్దేశించిన అధికారి అర్జీదారుని ఇంటికి వెళ్లి ఆయనతో ఫోటో తీసుకుని వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు.

నిర్దిష్టమైన కాల పరిమితిలో ఫిర్యాదులు పరిష్కారం

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ నిర్దిష్టమైన గడువు లోగా ఫిర్యాదులు పరిష్కారం చేయాలని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

ఈ వర్క్షాపులో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ పద్మలత, ఎస్ డిసి భవాని, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకర రావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎన్. కుమార్, సిపి ఓ ఎస్. ఎస్. ఆర్. కె. పట్నాయక్, గిరిజన సంక్షే శాఖ ఇంచార్జి డి. డి. ఎల్. రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెంట్ డా. విశ్వామిత్ర, సెరీ కల్చర్ ఎ.డి . అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3, 1/70చట్టం,పిసా కమిటీల చట్టబద్ధతకై ప్రభుత్వాల మీద పోరాటానికి గిరిజనులు సంసిద్ధం కావాలని...



నిజం చెపుతాం న్యూస్ గూడెం కొత్త వీధి పత్రిక ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా( నవంబర్ 6)

జీవో నెంబర్ 3, 1/70చట్టం,పిసా కమిటీల చట్టబద్ధతకై ప్రభుత్వాల మీద పోరాటానికి గిరిజనులు సంసిద్ధం కావాలని, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు, బుధవారం జీకే వీధి మండలం పార్టీఏడవ మండల మహాసభ, సిరి బాల పంచాయితీ, మునగరపల్లిగ్రామంలో, చంటిబాబు, సత్యనారాయణఅధ్యక్షతనమహాసభ జరిగింది, ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజలకి ఇవ్వాలన్న ఏకైక చట్టం,జీ వో 3అని,అటువంటి చట్టాన్నిరద్దుచేసిగిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగం లేకుండా ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని మండిపడ్డారు,ఇటీవల గిరిజన ప్రాంతంలోనిర్వహించిన ఉద్యోగుల్లో,ఏకలవ్యలో మేఘాలయ, మధ్యప్రదేశ్, హర్యానారాష్ట్రాల నుంచిగిరిజన ప్రాంతంలో టీచర్లుగా నియమితులయ్యారని గుర్తు చేశారు, కేజీబీవీ ఐసిడిఎస్ లలో ఉద్యోగంలో గిరిజనులకు ఏమీ లేదని అన్నారు, రేపు తీయబోయే డీఎస్సీలో గిరిజలకు ఎన్ని పోస్టులు ఇస్తారో స్పష్టత లేదని, గిరిజన స్పెషల్ డిఎస్సీ ద్వారానే న్యాయం జరుగుతుందని అన్నారు, పార్టీ ఏడవ మండల మహాసభలో మండల కార్యదర్శి, అం పురంగి బుజ్జిబాబు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ్యులందరూ చర్చించారు, అనంతరంమహాసభ సిపిఎం మండల కార్యదర్శిని ఎన్నుకుంది, 3 చారి తిరిగి మండల కార్యదర్శిగా, అం పురంగి బుజ్జిబాబులు ఎన్నుకున్నారు, మండల కమిటీ సభ్యులుగా, జి సత్యనారాయణ, చంటిబాబు, బాలయ్య,కోటేశ్వరరావు ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు, చిట్టిబాబు, కేశవ, రామారావు, తదితరులు పాల్గొన్నారు,

## హత్య కేసులో నిందితుల అరెస్టు



కాకినాడ, నవంబర్ 6 (నిజం ప్రతినిధి)

కాజులూరు మండలం శలపాక లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురైన విషయం తెలిసినదే, అతికిరాతంగా హత్య చేసిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు డీఎస్పీ రఘువీర్ విష్ణు, కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దీపావళి రోజు రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో కాజులూరు మండలం, శలపాక గ్రామంలోని చినహరిజన పేట నందు బత్తుల చిన్నయ్యకు అదే గ్రామానికి చెందిన పొట్లకాయల నాగేశ్వరరావు కుటుంబానికి ఉన్న మనస్పర్థలు కారణంగా బత్తుల చిన్నయ్య ను అతని కుమారుడు బత్తుల రమేష్ ను మరియు తమ్ముడు బత్తుల రాజు ను పొట్లకాయల నాగేశ్వరరావు అతని భార్య బేబీ, కుమారులు సుబ్రమణ్యం, దొరబాబు వినోదు లు కలిసి ఇనుప రాడ్డు, మంచం పట్టి, కర్రలతో దాడి చేసి అతి కిరాతనంగా హత్య చేసి బత్తుల శ్రీను ను గాయపరిచిన కేసులో గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 180/2024 %ఖ/ూ 189(1),191(3),238(ఎ),103(2) =/ఔ 190 దీచీూ%-2023 గా నమోదు చేసి ముద్దాయిలు అయినటువంటి 1. పొట్లకాయల నాగేశ్వరరావు 2. బేబీ, కుమారులు 3. సుబ్రహ్మణ్యం, 4. దొరబాబు, 5. వినోద్ లను 5-11-2024 నా సాయంత్రం 03.45 నిమిషాలకు అరెస్టు చేసి హత్యలకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీన పరుచుకోవడమైనది. అరెస్ట్ చేసిన ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపుకొనుచున్నాము. ముద్దాయిల వివరాలు పొట్లకాయల నాగేశ్వరరావు ఏ వన్ గాను %ూా%/56, పొట్లకాయల బేబీ ఎటు గాను %ూా%/49, పొట్లకాయల సుబ్రమణ్యం %ూా%/32, పొట్లకాయల దొరబాబు %ూా%/29, పొట్లకాయల వినోద్ %ూా%/26, కేసు వివరాలు తెలియజేశారు.

## ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ, నవంబర్ 6:( నిజం ప్రతినిధి)......................

అమెరికా లో న్యూయార్క్ నందు జరుగుతున్న 79వ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన యువ ఎంపీలను సమితి ప్రతినిధులు ఆహ్వానిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జరగనున్న 79వ సమావేశాలకు భారతదేశం నుండి 9 మంది ఎంపీలను ఆహ్వానించగా, అందులో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు అవకాశం దక్కింది, అలాగే ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన మొట్టమొదటి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. గడిచిన ఎన్నికల్లో కాకినాడ నుండి భారీ మెజారిటీతో ఎన్నికైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దక్షిణ భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలలో పిన్న వయస్కుడు. ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనడం గర్వంగా ఉందని, సమావేశాల్లో పాల్గొంటున్న మేధావుల సూచనలు, సలహాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాజకీయంగా అన్ని విధాల ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# కోర్టు తీర్పులను విమర్శించే హక్కు - మీడియాకు ఉంది : సుప్రీంకోర్టు



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) నవంబర్ 6 :కోర్టులు ఇచ్చే తీర్పులను నిష్పక్షపాతంగా విమర్శించే హక్కు మీడియాకు ఉందని సుప్రీంకోర్టుస్పష్టం చేసింది. రాజ్యాంగం అందించిన ప్రాథమికహక్కైన భావప్రకటనా స్వేచ్ఛలో ఇది భాగమేనని సుప్రీంకోర్టు ఒక ప్రకటనలో తేట తెల్లం చేస్తూ, తీర్పులను సహేతుకంగా విమర్శించటం నేరం కాదని, అదొక హక్కని పేర్కొంది. న్యాయమూర్తులతో సహా ఎవరూ లోపరహితులు కాదని... సద్విమర్శలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపింది. కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి కపిల్‌సిబాల్, ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా, పత్రికా విలేకరు లపై దాఖలైన కోర్టు ఉల్లంఘన కేసుపై శుక్రవారం విచారణ జరిపినసుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది. 1995లో న్యాయవాదిగా ఉన్న సిబాల్..న్యాయవ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిపై టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక వ్యాసం రాశారు. దానిపై కోర్టు ఉల్లంఘన కేసు నమోదైంది. దీనికి సంభందించిన తీర్పును సుప్రీంకోర్టు వెల్లడించింది.

# నరమేధానికి పాల్పడ్డ..నిందితుల ఇల్లు కూల్చివేత



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 6 : దీపావళి రోజున కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాకలో జరిగిన ఘోర సంఘటన నుంచి ఆ గ్రామస్థులు తేరుకోలేదు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పొరుగింట్లో ఉన్నవారు ఇనుప రాడ్లతో హత్యచేసిన విషయం విధితమే, నిందితులను కఠినంగా శిక్షించాలంటూ సోమవారం గ్రామస్థులు ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీసులతో పాటు కాకినాడ కలెక్టరేట్ లోనూ వినతులు అందించారు. నరమేధం సృష్టించినవారి ఆనవాళ్లు తమ గ్రామంలో ఉండకూడదంటూ మంగళవారం కొందరు కలిసి నిందితుల సామగ్రిని బయటపడేసి, వారి ఇంటిని ధ్వంసం చేశారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఉన్నప్పటికీ ఘటన చోటుచేసుకుంది.. తహసీల్దార్ ఎల్.శివకుమార్, కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పెద్దలు, యువకులతో సమావేశం ఏర్పాటుచేసి ఎవరూ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని సూచించారు. గ్రామంలో సభలు, సమావేశాలు నిర్వహించ రాదన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని వారు వెల్లడించారు. సమావేశంలో సర్పంచి పి.గనిరాజ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

హత్యలకు పాల్పడ్డ అయిదుగురి అరెస్టు...

శలపాకలో ముగ్గుర్ని హత్య చేసిన ఘటనలో నిందితులైన పొట్లకాయల నాగేశ్వరరావు, అతని భార్య బేబి, వారి ముగ్గురు కుమారులు సుబ్రహ్మణ్యం, వినోద్‌కుమార్, దొరబాబులను అదుపులోకి తీసుకున్నట్లు కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. ఆయుధాలు ఎక్కడ ఉన్నాయి, ఇతర వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత కోర్టులో హాజరుపరుస్తామన్నారు. చిన్నయ్యను చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారమే హత్య చేశారన్నారు. అడ్డొచ్చిన రమేష్, రాజులను సైతం దాడి చేసి హతమార్చారన్నారు. ఈ ఉదంతంలో వీరే కాకుండా ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారిస్తున్నామని ఎస్పి విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# భగవద్గీత మానవ జీవితానికి ఉత్తమ మార్గం :- ఎమ్మెల్యే పార్థసారథి



ఆదోని నవంబర్ 06 (నిజం చెబుతాం)

సమస్త మానవాళికి భగవద్గీత ఉత్తమ జీవన విధానానికి ఒక మంచి మార్గమని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు.బుధవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భగవద్గీత పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఉచితంగా భగవద్గీత పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ చిన్నప్పటినుండే నేను భగవద్గీత మా నాన్న ద్వారా చదివేవాన్నాని తెలిపారు.చిన్నప్పటినుండి భగవద్గీత చదవడం ద్వారా చదువుల్లో చాలా చక్కగా రాణిస్తారని, విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుదలఅవుతుందని, జ్ఞాపకశక్తితో పాటు స్వయంగా ఇటువంటి ఇబ్బందులు ఉన్న వాటినిఅధిగమించేటువంటి ఆత్మస్థైర్యం మనలోఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భగవద్గీత పుస్తకాలను టీటీడీ ధర్మ ప్రచారం కమిటీ ద్వారా అన్ని పాఠశాలల్లో పుస్తకాలు అందజేయాలని ఎమ్మెల్యే కోరారు.

# సామాజిక వేత్త దూసర్లపూడి దీక్ష విరమింపజేసిన జిల్లా కలెక్టర్ సగిలి మోహన్



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) నవంబర్ 6 : గత మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు దీక్షా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ జిల్లా అధికారులతో సందర్శించి పరామర్శించారు. పబ్లిక్ డిమాండ్ ను గాంధేయ మార్గంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు చేసిన ప్రజాహిత ప్రయత్నాన్ని ముకుళిత హస్తాలతో అభివాదం చేసి అభినందించారు. ర్యాలి రవికిరణ్, మడ్డు బాబ్జీ, డి ఎన్ మూర్తి, సలాది శ్రీనివాసబాబు, దువ్వూరి సుబ్రహ్మణ్యం, చోడిపల్లి సత్య ప్రసాద్, జేడి పవన్ కుమార్, కుక్కల పోతురాజు యాదవ్, పిల్లారి శెట్టి రాజేశ్వరి, కముజు నెహ్రూ, జి.శ్రీనివాసరావు, జానపాముల నాగబాబు, రాధ, తాళ్లూరి రాజు, గుబ్బల ఆదినారాయణ, కడియాల మూర్తి , పోలాబత్తుల శ్రీనివాస రావు, ఏడుకొండలు, నరసింహరావు, బలరామ మూర్తి, నాగబాబు, ఏసు, ఆనంద్, రాజారావు, రామకృష్ణారావు, శ్రీనివాస చౌదరీ, మహేష్ కుమార్, చైతన్య, కాకిలేటి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు మురుగు కాలువలపై పెరిగిపోతున్న ఆక్రమణలు



-చర్యలకు ఉపక్రమించని నగరపాలక సంస్థ అధికారులు

ఏలూరు నవంబర్ 5( నిజం పత్రిక ప్రతినిధి): నగరపాలక సంస్థ పరిధిలోని మురుగు కాలవలపై ఆక్రమణలు తొలగింపునకు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆక్రమణలు పెరిగిపోతున్నాయని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగు పారే కాలువలను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడంతో పూడిక తీత పనులు చేయడానికి అవరోధంగా మారినా చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం రావడంతో తొలగిస్తారని ఆశించిన ప్రజలు నిరాశకు గురవుతున్నారు. డ్రైన్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -స్థానిక సత్యనారాయణ థియేటర్ వద్ద గజ్జల వారి చెరువు చుట్టూ పార్క్ గోడను పగలగొట్టి పార్కులోనికి చొరబడి మరి వ్యాపారాలు నిర్వహిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో అటువైపుగా వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. -8వ డివిజన్ సంతాన వేణుగోపాలస్వామి గుడి ఎదురుగా ఇళ్ళ ముందు డ్రైన్ ను ఆక్రమించి వ్యాపారస్తులు నిర్మాణాలు సాగించడం వల్ల, డ్రెయిన్లలో పూడిక తీతకు అవరోధంగా మారి డ్రైన్ లో మురుగు పాడడం లేదని, దోమలు, దుర్వాసనతో అపరిశుభ్ర వాతావరణం తో ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని, డ్రైన్ ల పై ఆక్రమణలు తొలగించాలని కోరుతున్నారు


# డిఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన లయిన్ జి. వి. రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)నవంబర్ 6..నిజం చెపుతాం న్యూస్ ..మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి సలీం భాషాను మర్యాదపూర్వకంగా కలిసారు.రావు

డి.ఈ.ఓను ఆత్మీయంగా సత్కరించారు ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ... విద్యా పరంగా చైతన్యం గల అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఈఓ గా సలీం భాషా భాధ్యతలు స్వీకరించడం ఆనందదాయకం అన్నారు .ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న జి. వి. రావు కృషి అభినందనీయం అన్నారు.

# కిరణ్ కంటి ఆసుపత్రి ఆవరణలో 9వ తారీఖున పీపుల్స్ వరల్డ్ కమీషన్ కాకినాడ చాప్టర్ సమావేశం




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 6 : పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ జాతీయ సేవా సంస్థ వ్యవస్థాపకులు రామన్ మెగాసెసే అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్ర సింగ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా చాప్టర్ ప్రతినిధుల సమావేశం 9వ తేది గురువారం 10.30 కు కాకినాడ రూరల్ రాయుడు పాలెం కిరణ్ కంటి ఆసుపత్రి ఎసి మీటింగ్ హాలు ఆవరణలో జరుగుతుందని సంస్థ ప్రతినిధి, సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. సంస్థ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ ప్రెసింగి ఆది నారాయణ ఆధ్వర్యంలో, సంస్థ ముఖ్య సలహాదారులు పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి, జాతీయ కన్వీనర్ బొలి శెట్టి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. అజెండా అంశాలుగా పర్యావరణ పరిరక్షణ కాకినాడ, సామర్లకోట కెనాల్స్ ప్రక్షాళన, పోర్టు పరిధి వరకు మొక్కలు నాటించడం సంఘ సంస్కర్త రఘుపతి వెంకటరత్నం నాయుడు స్థాపించిన టిటిడి జంక్షలోని ఓం భవనాన్ని పర్యాటక దర్శినిగా రూపొందించడం, శతవసంతాల మల్లాడి సత్యాలింగ నాయకర్ చార్టీస్ ప్రాంగణం లోని క్రీడా మైదానాన్ని ఆధునీకరించడం జిల్లాలోని ఆధ్యాత్మిక చారిత్రాత్మక ప్రకృతి వారసత్వ సంపదలను గుర్తించి, వాటి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రధాన చర్చ వుంటుందన్నారు. (పిడబ్ల్యు సిడిఎఫ్) కాకినాడ జిల్లా చాప్టర్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొంటారని దూసర్లపూడి తెలియ జేసారు.

# సచివాలయ పరిధి లో ప్రారంభమైన నేత్ర పరీక్షలు - నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి

పార్వతీపురం నవంబరు6(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



ఆదేశాల మేరకు ప్రతీ సచివాలయం పరిధిలో నేత్ర పరీక్షలు నిర్వహించాలనే ఆదే శాల లో భాగంగా బుధవారం నేత్ర పరీక్షలు ప్రారంభించినట్లు జిల్లా ఆంధత్వ నివారణ అధికారి డా సుకుమార్ బాబు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా విజయపార్వతి ఆధ్వర్యములో తొలి విడతగా బుధవారం జిల్లాలో సీతంపేట , గుమ్మలక్మిపురం,కొమరాడ, సాలూరు, జియ్యమ్మవలస, పాచిపెంట మండల పరిధిలో వున్న కుసిమి, ఎల్విన్‌పేట, పరశురాంపురం, నేరెళ్లవలస,అల్లువాడ, పాచిపెంట సచివాలయంలలో నేత్ర పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో వైద్య అధికారులు, అరోగ్య పర్యవేక్షకులు,ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్. ఎల్. హెచ్. పి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించి బహుళ అంతస్తులు నిర్మాణాలు



-పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం

నవంబర్ 6 ( నిజం పత్రిక ప్రతినిధి): ఏలూరు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ప్లాన్ పొంది ఆ ప్రకారం కాకుండా నిబంధనలు అతిక్రమించి అపార్ట్మెంట్లు, గృహ సముదాయాలు నిర్మిస్తున్నా పట్టణ ప్రణాళిక విభాగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తోందనె ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ భవన నిర్మాణాలను గుర్తించే ప్రక్రియ ప్రణాళిక విభాగం చేపట్టడం లేదనే విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాల వారీగా ప్లానింగ్ సెక్రటరీలతో అక్రమ భవన నిర్మాణాలను గుర్తించాల్సి ఉన్నా ఆ ప్రక్రియ అమలు జరగడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి.నగరంలో ప్లాన్ కి విరుద్ధంగా నిర్మించిన భవనాలు 150 వరకు ఉన్నట్టు గుర్తించి కొంతమంది భవన నిర్మాణదారులకు, యజమానులకు ప్రణాళిక విభాగం అధికారులు నోటీసులుజారీ చేశారు. దరఖాస్తుదారులు నోటీసులు అందుకొని పరిష్కరించుకున్నారు. మరికొంతమంది అందుబాటులో లేరని నోటీసులను వెనక్కి తిప్పి పంపిస్తున్నారు. అందుబాటులో లేని వారి ఇళ్లకు నగరపాలక ప్రణాళిక విభాగం సిబ్బంది నోటీసులు అంటించి చేతులు దులుపుకుంటున్నారు. నోటీసులు పట్టించుకోని బాగున్నాను నిర్మాణ యజమానులపై ప్రణాళిక విభాగం అధికారులు చార్జి షీట్లు వేయడానికివెనుకంజ వేస్తున్నారు. పురపాలిక అధికారులు కేసులు వేసిన తర్వాత నాలుగైదు సార్లు కోర్టు సమర్లు జారీ చేసిన అక్రమ భవన నిర్మాణాల్లో యజమానులు విలువైన కోర్టు సమయాన్ని వృధా చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్లాన్ లోని నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టిన వారు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసి, చెల్లించాలి. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నోటీసులు జారీ చేసిన వెంటనే స్పందించని వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోకపోవడంతో అక్కడ మా భవన నిర్మాణాలకు హద్దు లేకుండా పోతుందనే వాదన వినిపిస్తోంది.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదల



కాకినాడ నవంబర్ 6 (నిజం ప్రతినిధి) :

తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పత్రికా విలేకరుల సమావేశంలో సంబంధిత వివరాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసిందన్నారు. నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి నవంబరు 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 19 వ తారీఖున నామినేషన్లు పరిశీలన ఉంటుందని, 21 వ తారీఖున నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. డిశంబరు 5న పోలింగ్, డిశంబరు 9న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కాండాక్ట్ ను(ఎంసిసి) అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో డిఆర్ఓ జె .వెంకట్రావు ,ఎన్నికల సెక్షన్ సూపరిన్డెంట్ జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నార.

# దెందులూరు లో ఆర్ అండ్ బి రోడ్లకు మరమ్మత్తు పనులు

ఏలూరు నవంబర్ 6( నిజం పత్రిక ప్రతినిధి): మండల కేంద్రం దెందులూరు



గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారులపై ఉన్న గోతుల మరమ్మతి పండ్లను గురువారం ఆ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చేపట్టారు. గత వైసిపి పాలనలో రోడ్ల నిర్వహణ లేక గుంతలు పడి ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి

కాకినాడ, నవంబర్ 6 (నిజం ప్రతినిధి):




నిర్దేశించిన లక్ష్యలకు అనుగుణంగా వివిధ రెవిన్యూ అంశాలపై ప్రగతి కనబరిచేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన ఇతర అధికారులతో కలిసి.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తిసుకున్న చర్యలు, నగర వనం, స్మశాన వాటికలు డంపింగ్ యార్డ్స్, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు, ఉపాధ్యాయ, పట్ట భద్రులు ఎమ్మెల్సీ, సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులతో చర్చించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మాజీ ఎమ్మెల్యే అండతో బీఆర్ఎస్ కార్పోరేటర్ నాలా కబ్జా... కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ పాతపెల్లి లక్ష్మీ ఎల్లయ్య



రామగుండం నవంబర్ 6 ( నిజం చెపుతాం) స్థానిక 46వ డివిజన్ పరిధిలోని అడ్డగుంట మత్తడి ఆనుకొని ఉన్న నాలాను మాజీ ఎమ్మెల్యే కోరుకంటీ చందర్ అండతో బీ.ఆర్.ఎస్ కార్పోరేటర్ పెంట రాజేష్ కబ్జా చేసి, ఫంక్షన్ హాల్ నిర్మించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 46వ డివిజన్ కార్పోరేటర్ పాతపెల్లి లక్ష్మీ ఎల్లయ్య మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ... దాదాపుగా గత 50సంవత్సరాలుగా అడ్డగుంట పల్లిలో ఉన్న మత్తడిని ఆనుకొని ఉన్న నాలాను బీఆర్ఎస్ కార్పోరేటర్ పెంట రాజేష్,మాజీ ఎమ్మెల్యే చందర్ అండదండలతో కబ్జా చేసి, నిలదీసిన మహిళలను గతంలోనే బెదిరించగా..నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో అక్రమ కట్టడాలపై కూల్చివేయాలని జిల్లా అదనపు కలెక్టర్, పలుమార్లు నోటీసులు జారీ చేయగా,వాటిని లెక్కచేయకపోవడంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఈరోజున ఆ ఫంక్షన్ హాలును కూలగొట్టడం జరిగింది. ఆ నాలా కబ్జాకు గురైందని గతంలోనే మున్సిపల్ ఆఫీసులో ఎన్నో మార్లు ఫిర్యాదులు కూడా చేశామని, అది కబ్జాకు గురవడంతో వర్షాకాలంలో సమీప ఇళ్లల్లోకి మోకాల లోతు నీళ్ళు వచ్చి,నానా తిప్పలు పడ్డ ఘటనలు అనేకమని, ఇప్పటికైనా అధికారులు కబ్జా చేసిన ఆ ఫంక్షన్ హాలును కూలగొట్టడం అభినందనీయమని, అధికారులు మరింత శ్రద్ధ చూపి నాలాను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని,ఇవే కాక చందర్,పెంట రాజేష్ గార్లు అధికారం ఉన్నన్ని రోజులు ప్రజల సమస్యలను, పరిష్కరించకపోను, ప్రభుత్వ మరియు సింగరేణి సంస్థ స్థలాలను కబ్జాలు చేసి, అనధికారికంగా ఫంక్షన్ హాళ్లను ఏర్పాటు చేశారని, త్వరలో వాటిపై కూడా సంభందిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని, కబ్జాలు చేస్తూ... ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న 20 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు



రామగుండం నవంబర్ 6 (నిజం చెపుతాం) టాస్క్ ఫోర్సు సిఐ ఎమ్.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో,ఎస్ఐ లచ్చన్న మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది అంతర్గం మండలం : పెద్దంపేట గ్రామంలో నుండి బొలెరో వాహనం నెంబర్ ఏ పి 29 డబ్ల్యూ7937 వాహనంలో మహారాష్ట్ర కి అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటల్ల పిడిఎస్ రైస్ ని,మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం నాజిర్ పల్లి బ్రిడ్జి వద్ద పట్టుకోవడం జరిగింది. పిడిఎస్ రైస్ 20 క్వింటాళ్ళు నిందితుడి వివరాలు1) పాస్తాము,రాంచందర్ సన్నాఫ్:సములు, ఏజ్:42, కులము:బూడిగా జంగాలు, ఓ సి సి:కూలి ఆర్/ఓ:బీపెద్దంపేట అఫ్ అంతర్గం (ఎం డి ఎల్) (పరారీలో వున్నాడు). 2)రెవిల్లి.ప్రశాంత్. సన్నాఫ్:సమ్మయ్య ఏజ్:22, క్యాస్ట్:బూడిగా జంగాలు , ఓ సి సి: స్టూడెంట్, ఆర్/ఓ:పెద్దంపేట అఫ్ అంతర్గం (ఎం డి ఎల్)స్వాదినపరుచుకున్న 20 క్వింటాళ్ల పిడిఫ్ రైస్, బొలెరో వాహనం మరియు నిందితులు మరియు వారి 2 సెల్ ఫోన్ లను తదుపరి విచారణ నిమిత్తం జైపూర్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన

## .- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 6,( నిజం న్యూస్) బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మహబూబాబాద్ పట్టణం లోని సోమ్లాతండా, 26 వార్డు ఆదర్శనగర్, జమండ్లపల్లి అంబేద్కర్ నగర్, మహబూబాబాద్ మండలం పర్వతగిరి, కంబాలపల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈరోజు నుండి మూడు రోజులు కుటుంబాలు, ఇంటి నెంబర్లు, గ్రామం, వార్డు, కుటుంబాల సంఖ్య, ఇంటింటి స్టిక్కరింగ్ చేసి ప్రాథమిక సమాచారం సేకరిస్తారని, అనంతరం పూర్తి సర్వే 9 తారీకు నుండి కొనసాగుతుందని ఈ సర్వే కోసం (1884) మంది ఎన్యుమరేటర్లను నియమించి వారిపై (186) మంది సర్వే సూపర్వైజర్లనునియమించడం జరిగిందన్నారు.2 లక్షల 45 వేల 953 కుటుంబాల (గృహాల) సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎన్యుమరేటర్లు ప్రజల వద్ద నుండి ప్రభుత్వ సూచనల ప్రకారం సరియైన పూర్తి సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సర్వే యొక్క రోజువారి నివేదికలను సమర్పించాలని సూపర్వైజర్లను నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పర్వతగిరి గ్రామ కార్యదర్శి పార్వతి, 26వ వార్డు, ఆదర్శ నగర్ ఆర్పి సరిత లను సర్వే ఎలా చేస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎంపీడీవో రఘుపతి, తదితరులు ఉన్నారు.

# హల్ చల్ చేస్తున్న ఇసుక మాఫియా, కోట్లలో అక్రమాలు



మహదేవపూర్ (భూపాలపల్లి) నవంబర్ 06 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని గోదావరి పరిసర ప్రాంతాల్లో ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది, కొందరు అక్రమార్కులు ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తూ, నియమనిబంధనకు తోట్లు పొడుస్తూ, కోట్లు దండుకుంటున్నారు.పర్మిట్ కంటే అదనంగా ఇసుక నింపి పంపుతున్నారు. ఒక అదనపు బకెట్ కి 2 నుంచి 4 వేల వరకు వసూలు చేస్తున్నారు. దీని వలన ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోంది. అధికారుల కనుసన్నల్లోన ఈ దందా నడుస్తుందనే విమర్శలు ఉన్నాయి..పెద్దంపేట క్వారీ గిరిజన కూలీలతో నలవాల్సి ఉండగా దర్జాగా యంత్రాలతో నడుపుతూ పేదల పొట్ట కొడుతున్నారు. యార్డ్ వద్దే అక్రమాలు..: ఇసుకను లారీల్లోకి లోడింగ్ చేసే డంపింగ్ యార్డు వద్దే అక్రమాలకు నాంది పలుకుతున్నారు.లారీలను డంపింగ్ యార్డుకు తీసుకొస్తున్నప్పుడే అక్కడ ఉంటున్న సిబ్బంది లారీల డ్రైవర్ల వద్దకు వెళ్లి అనధికారింగా డబ్బులు తీసుకుంటున్నారు. అదనంగా డబ్బు ఇచ్చిన వారి లారీల్లోకి, యంత్రాలతో నిర్దేశిత పరిమాణం కంటే అదనంగా ఇసుకను లోడ్ చేసి పంపిస్తున్నారు. బకెట్ దందా....: ఇసుక రీచ్లో గుత్తేదార్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇసుక అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఒక లారీలో పరిమితికి లోబడి ఇసుక లోడ్ చేయడం వల్ల ఇసుక రీచ్ల గుత్తే దార్లకు ఎలాంటి అదనపు ఆదాయం లభించదు. గుత్తేదార్లు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునేందు కోసం కొత్తమార్గాన్ని అన్వేషించారు. లారీల్లో అదనంగా ఇసుకను నింపడానికి ఒక్కో బకెట్కు 2వేల నుండి 4వేల చొప్పున అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ దందాను అడ్డుకోవాలని, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసే ఇసుక వ్యాపారులను, వారికి సహకరించే అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అంతరిస్తున్న వన్య ప్రాణులు....

## - చోద్యం చూస్తున్న అడవి శాఖ అధికారులు



మహాదేవపూర్ (భూపాలపల్లి) నవంబర్ 06 (నిజం చెపుతాం)వేటగాళు అటవీ ప్రాంతాల్లో ఉచ్చులు ఏర్పాటు చేసి వన్యప్రాణులను వేటాడుతున్నారు. వాటి మాంసాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ వేటను జీవనోపాధిగా మలచుకుంటున్నారు. మహాదేవపూర్ మండలం సూరారం, క్రిష్టారావ్ పేట, అంబటిపల్లి అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులు అధికంగా సంచరిస్తుంటాయి. అటవీ అధికారుల పర్యవేక్షణ లోపిస్తుండటంతో వన్యప్రాణులను యథేచ్చగా వేటాడుతూ మాంసాన్ని విక్రయిస్తున్నారు. కొందరు వన్యప్రాణి మాంసం కోసం ముందుగానే ఆర్డర్ చేస్తుంటారు. దీంతో ఏ వన్యప్రాణి దొరికిన వేటగాళ్లు వారికే విక్రయిస్తుంటారు. వన్యప్రాణిని బట్టి కిలోకు 500 నుంచి 1500 వరకు విక్రయిస్తుంటారు. కొన్ని సందర్భాల్లో వేటగాళ్లు అమర్చిన విద్యుత్తు తీగలకు పలువురు ప్రాణాలు కూడా కోల్పోయిన సందర్భాలున్నాయి. వన్యప్రాణుల హక్కు చట్టం 1972 ప్రకారం, వాటిని చంపడం, చర్మాలు, మాంసాన్ని విక్రయించడం నేరం. కొందరు వేటగాళ్లు అటవీ ప్రాంతాల్లో విద్యుత్తు తీగలు అమర్చి, ఉచ్చులు ఏర్పాటు చేసి హతమార్చుతున్నారు. అడవి శాఖ అధికారుల నిర్లక్ష్యం తో వ్యాపారం యాదేచ్చగా కొనసాగుతుంది, వన్యప్రాణులను చంపినవారి గురించి తెలిసినా, చూసినా చెప్పకపోవడం కూడా నేరం కిందే పరిగణిస్తారు. మండలంలోని సూరారం కేంద్రంగా ఈ వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం. అడవి శాఖ అధికారులే మాకు అండగా ఉన్నట్టు వన్య ప్రాణుల మాంసం ను యదేచ్చాగా విక్రయిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



కురవి,నిజంచెపుతాం,నవంబర్, 06: కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లికి అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్ తో పాటు భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ్ ముఖ్ మాట్లాడుతూ.. ముదిరాజు సోదరులంతా కలిసి అమ్మవారికి బోనాలు చెల్లించి భక్తి శ్రద్ధలతో 3 రోజుల పాటు అమ్మవారికి సేవలు చేస్తూ పెద్దమ్మ తల్లి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించామని అన్నారు.ఈ మహా అద్భుతమైన కార్యక్రమంలో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా అంతా సోదరభావంతో కలిసిమెలిసి అమ్మవారిని కొలిచి తామంతా చల్లగా ఉండాలని,తమ ఊరు ఊరిలో జనమంతా ఎల్లప్పుడూ చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని ముదిరాజు సోదరులు మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని దేశ్ ముఖ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దలు పొన్నెబోయిన రామ్ మూర్తి,తాడబోయిన యాకన్న,దూదిమెట్ల కార్తీక్,పొన్నెబోయిన నవీన్,బొల్లు వేణు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యగారిపల్లిలో చెక్కుల పంపిణి...



కురవి,నిజంచెపుతాం, నవంబర్, 06: డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు కురవి మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం సహకారంతో బుధవారం కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో అర్హులైన మద్దినాల సురేందర్,షాగాని మంగమ్మ,తాడబోయిన ఐలమ్మ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ రెడ్డి, జక్కుల నాగన్న,సుఖేందర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్,బజ్జూరి చైతన్య రెడ్డి, సంజీవ రెడ్డి,మహమ్మద్ పాషా, వేమిసెట్టి ప్రసాద్,బుడిగె రవీందర్ లు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు,అలాగే ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర భిక్షం,దూదిమెట్ల రవి, గజ్జి లింగన్న,తొడుసు యాకన్న,నర్సింగం యాకన్న,దూదిమెట్ల వెంకన్న,బుర్ర ఐలేష్, బుడిగె రమేష్,మద్దినాల నగేష్,నూకల రామచంద్రు,పొన్నెబోయిన శ్రీను,గడ్డం ఉపేందర్,బొల్లం గోపాల్,పొన్నెబోయిన లక్ష్మీ నారాయణ,దూదిమెట్ల కార్తీక్,కందిపాటి సురేష్,గజ్జి చంద్రయ్య,బుర్ర ఐలయ్య,బొల్లు వేణు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ, యోగ పోటీలకు ఎంపిక....




రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6 (నిజం చెపుతాం) జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల గీతానగర్ సిరిసిల్లలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ, యోగ పోటీలకు ఎంపిక కావటం జరిగింది. టీ. రీశ్వంత్, ఐ. దీపక్, కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా, యోగా పోటీలకు లిఖిత ఎంపిక అయ్యారూ. ఈ సందర్భంగా ఆటలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టీ. సురేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శారదా, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు. వీరు ఈనెల 7 నుండి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే కబడ్డీ పోటీలలో విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందని ఎస్జిఎఫ్ సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి తేలిపారు. వీరి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు.

# కుటుంబ సర్వే ద్వారా అందరికీ రేషన్ కార్డు ఇవ్వాలి

## - బీజేపీ మండల అధ్యక్షులు రాకేష్



చందుర్తి నవంబర్ 6(నిజం న్యూస్):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే ద్వారా రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి ముందుగా రేషన్ కార్డు కేటాయించాలి. అదేవిధంగా చాలామంది కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులో లేక ఇబ్బంది పడుతున్నారు. వారి పేర్లు కూడా రేషన్ కార్డులో చేర్చాలి. గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా రాష్ట్రంలో మంజూరు చేయలేక పోయింది. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోవడం గమనార్హం. రాష్ట్రంలో చాలా సంక్షేమ పథకాలు రేషన్ కార్డుతో ముడిపెట్టి ఉన్నాయి, రేషన్ కార్డులో పేరు నమోదుకాకపోవడం వల్ల లక్షలాదిమంది నిరుపేదలు సంక్షేమ పథకాలకు ఇప్పటికీ దూరంగా ఉన్నారు. కావున ఈ కుటుంబ సర్వే ద్వారానైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి వ్యక్తికి రేషన్ కార్డు మంజూరు చేయాలి.

# ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన దూస ప్రహర్షిత్



సిరిసిల్ల, నవంబర్ 6(నిజం చెపుతాం) కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ క్రీడలో అత్యున్నత ప్రతిభను కనబర్చి సిరిసిల్ల పట్టణం లోని ఇంగ్లిష్ యూనియన్ స్కూల్ విద్యార్థి దూస ప్రహర్షిత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దూస ప్రహర్షిత్ ని అభినందించారు.

# రాజన్న ను దర్శించుకున్న పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి



వేములవాడ,నవంబర్ 6 (నిజం చెపుతాం) అయోధ్య రామ మందిరంలో అతి త్వరలోనే శాశ్వత ప్రతిష్ట గావింపబడుతున్న స్వర్ణ తాపడం చేయబడిన 108 కిలోల శ్రీరామ మహా యంత్రము రథయాత్రగా బయలుదేరి వేములవాడ చేరుకున్న సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక దర్శనము చేసుకొన్న అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు ఆలయ ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పట్టణ ప్రముఖులు ఉన్నారు.

# గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఏసిపి




రామగుండం నవంబర్ 6 (నిజం చెపుతాం) 6 గోల్డ్ మెడల్స్ సాధించిన స్పందన విద్యార్థులను అభినందించిన రామగుండం ఏసిపి మడత రమేష్.ఈనెల 3 తేదీ ఆదివారం నీ యుధ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో.. హైదరాబాద్ కూకట్ పల్లి లో జరిగిన ఐదవ కుంఫు కరాటే టైక్వాండో జాతీయ స్థాయి కరాటే పోటీలలో.. కటాస్ విభాగంలో స్పందన పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు బంగారు పతకాలు,ఒక విద్యార్థి రజిత పథకం సాధించడం,రామగుండం ఏసిపి మడత రమేష్ మెడల్స్,సర్టిఫికెట్లను ప్రధానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యతో పాటు క్రీడల అవసరమని తద్వారా శరీర దౌర్డ్యాన్ని పెంపొందించుకోవచ్చని, అలాగే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని,విద్యార్థి దశలోనే అన్నిట్లో శిక్షణ పొందాలని అన్నారు. చెడు అలవాట్లకు పోకుండా క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కరాటే లో గోల్డ్ మెడల్స్ సాధించిన వి.వర్షిని 9వ తరగతి,కృతిక్ సాయి 7వతరగతి, ప్రశస్త శ్రీ 7 వతరగతి, అక్షరన్ 8వ తరగతి, సుచిత్ర ఆరో తరగతి, శ్రీ చైత్ర 3వ తరగతి, బ్రాంజ్ మెడల్స్ సాధించిన రుత్విక్ మూడో తరగతి శిక్షణ ఇచ్చిన సంపత్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సిఐ ప్రసాదరావు,పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రావు,ఇంచార్జ్ వనిత, రిజ్వానా,సుహాసిని, అమల,మాధవి, నిరుప,హరిత తదితరులు పాల్గొన్నారు.

# హత్యయాత్నలకు, బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీషీటర్ పై పిడి యాక్ట్

రామగుండం నవంబర్ 6 (నిజం చెపుతాం) పీడీ యాక్ట్ అమలుకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్న మరి కొంతమంది జాబితా సిద్ధం.రౌడీ షీటర్ పై రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల పట్టణంలో ప్రజలను, రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులను భయభ్రాంతులకు, ఇబ్బందులకు గురి చేస్తూ ..హత్యాయత్నం, అక్రమ ప్రవేశం, బెదిరింపులకు, దాడులు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన గుంజపడుగు గ్రామం,మంథని మండలం,పెద్దపల్లి జిల్లా ప్రాంతానికి చెందిన కుంట శ్రీనివాస్ పై రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను మంచిర్యాల పట్టణ ఇన్స్ స్పెక్టర్ ప్రమోద్ రావు,నిందితుడికి ఆదిలాబాద్ జిల్లా జైల్ లో ఉత్తర్వులు అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత కొన్ని నెలలుగా మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం, భూ కబ్జాలకు పాల్పడడం, అక్రమంగా ఇతరుల ఆస్థి లలోకి ప్రవేశించడం, బెదిరింపులలకు, దాడులకు పాల్పడడం తో 04 కేసులు నమోదు చేయడం జరిగింది.అట్టి కేసులలో అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగింది.అలాగే గతంలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో జైలుకు వెళ్ళిన అతని నేర ప్రవృత్తి తీరులో మార్పు రాకపోవడంతో నిందితుడి పై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని, పోలీస్ కమీషనర్ తెలిపారు. గ్రూప్ లుగా ఏర్పడి గొడవలకు పాల్పడి శాంతి భద్రతలకు ఎలాంటి విఘతాం కలిగించే చర్యలకు పాల్పడిన,హత్య యాత్నలకు,హత్య లకు పాల్పడిన నిందితులు,అక్రమ ఫైనాన్స్,గంజాయి అక్రమ రవాణా చేసే వారి, పేకాట,పిడియస్ రైస్ అక్రమ రవాణా, భూ కబ్జాలకు పాల్పడే, వైట్ కాలర్ అఫెండార్స్ జాబితా సిద్ధం చేయడం జరిగిందని త్వరలో వారిపై పిడి అమలు చేస్తాం అని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది, సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



# వృద్ధులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్ల ఫోన్ కాల్స్






రామగుండం నవంబర్ 6 (నిజం చెపుతా%శీ%) ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న వారు విశ్రాంత ఉద్యోగులే ఎక్కువసీనియర్ సిటిజన్ లను అప్రమత్తం చేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం. సీనియర్ సిటిజన్స్ వయసులో ఉన్నప్పుడు క్షణం తిరికలేకుండా గడిపిన ఉద్యోగులు, వ్యాపారులు.వీరిలో అత్యధికులు ఒంటరిగా ఉంటున్నారు.మాట కలిపేవారి కోసం ఆశగా ఎదురు చూస్తూ.. కాలక్షేపానికి సోషల్ మీడియాను ఆశ్రయిస్తుంటారు.ఈ బలహీనతనే సైబర్ నేరగాళ్ళు అవకాశంగా చేసుకొని ఫోన్లు చేస్తూ ప్రేమగా పలకరిస్తూ తరువాత సైబర్ నేరాలకు పాల్పడుతూ.. భయపెడుతున్నారు. కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారు.దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమం లో భాగంగా.. డిజి శికా గోయల్ మేడమ్ ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం రోజున, ఎన్టీపీసీ లోని మిలీనియం హాల్ లో సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి. ముఖ్య అతిథులు హాజరై సీనియర్ సిటిజన్ లను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ, మాట్లాడుతూ....ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహనా ఉండదని, సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ. ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్దమొత్తంలో డబ్బుండే అవకాశముంది. ఉన్నతాధికారులైతే పించను కూడా భారీగానే ఉంటుంది. పైగా వీరి పిల్లలు చాలావరకు విదేశాల్లో ఉంటారు.ఇంకొందరు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతుంటారు. బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని,సీనియర్ సిటిజన్లకు సాంకేతిక పరిజ్ఞానం గురించి, తక్కువ జ్ఞానం ఉంటుంది.కనుక వారిని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ ముఖ్యంగా సిటిజన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు అన్నారు. స్టాక్ మార్కెట్, హోంలోన్స్, ఇన్సూరెన్స్,వర్క్ ఫ్రమ్ హోమ్ పేర్లతో మాయమాటలు చెప్పి, మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు.తాము పంపించే వీడియో లింకులకు లైక్ కొడితే చాలు ఊహించనంత డబ్బు వస్తుంది అని, అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి,బెదిరించి డబ్బులు అడగడం డబ్బు ఇవ్వపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని, బెదిరింపులకు పాల్పడడం దాంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తున్నారు అన్నారు. ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలి. తెలియని సంబర్ల నుంచి పోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలి. అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దు.ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబరుకి ఫోన్ చేయాలి అని సూచించారు.సీనియర్ సిటిజన్ల కోసం కొన్ని ముఖ్యమైన భద్రత మరియు భద్రతా సూచనలు.. క్రెడిట్/డెబిట్ కార్డ్ నంబర్‌లు, పాస్‌వర్డ్‌లు, ఓటిపి మొదలైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్లు బాధితులను మాయ చెప్తారు ఎవ్వరికి చెప్పకూడదు.ఉచిత బహుమతులు/బహుమతులు/తక్కువ ధరకు మందులు/కార్డ్‌ను అందిస్తామనే నెపంతో మాయమాటలు చెప్పి కష్టపడి సంపాదించిన డబ్బును దొంగిలిస్తారు జాగ్రత్త గా ఉండాలి.సీనియర్ సిటిజన్‌లు బీమా పథకాలను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తారు, సైబర్ నేరగాళ్ళు బాధితుడిని పాలసీలను చేయమని చేయమని ఒప్పించి, చివరకు బాధితుడిని మోసం చేస్తారు.సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్‌ను అందజేస్తాడు. ముందుగా కొంత డబ్బులు డిపాసిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారు.. సైబర్ నేరగాళ్ళు వృద్ధులను స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్,పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారు.బ్యాంకులు,సంస్థలు, ఆధార్, పేటీఎం మొదలైన వాటి నుండి కాల్ చేస్తున్నాం అని ఓటీపీ లు,పాస్‌వర్డ్‌లు మొదలైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను అడుగుతారు. సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దు. గుర్తుంచుకొండి. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగవు.కొందరు ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటున్నారు.తమ పిల్లలు వతర కుటుంబ సభ్యుల వివరాలను, ఫొటోలను పేస్ బుక్ లో పెడుతుంటారు. ఇలాంటి వాటి నుంచీ నేరగాళ్లు సమాచారం సేకరిస్తున్నారు.మీకు తెలియకపోతే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం మానుకోండితెలిసిన మరియు నమ్మదగిన వెబ్‌సైట్‌లను మాత్రమే సందర్శించండి తెలియని వెబ్ సైట్ ల నుండి డౌన్‌లోడ్ చేయడం లేదా తెలియని వెబ్ సైట్ నుండి లింక్ లను ఓపెన్ చేయడం మానుకోండి.లాటరీ, ఆఫర్‌లు మరియు ఉచిత గిఫ్ట్ లపై అనుమానం కలిగి ఉండండి మరియు జాగ్రత్తగా లింక్ లు క్లిక్ చేయండి.ఫ్రీ వైఫైని ఉపయోగించడం మానుకోండి. సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి, ప్రైవేట్ మరియు వ్యక్తిగత సమాచారాన్ని పబ్లిక్‌గా ఆన్‌లైన్‌లో భాగస్వామ్యం చేయవద్దు.( ఫోన్ నంబర్‌బీ డి ఓ బి, చిరునామా మొదలైనవి).మీరు మీ కంప్యూటర్‌ను ఉపయోగించనప్పుడు దాన్ని లాగ్ అవుట్ చేయాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. మీ మొబైల్‌ని యాక్సెస్ చేయడానికి ఎల్లప్పుడూ లాక్/పిన్/పాస్‌వర్డ్/వేలిముద్రను కలిగి ఉండండి.ఏవైనా సందేహాలు ఉంటే,మీ ఆన్‌లైన్ కార్యకలాపాలలో మీకు సహాయం చేయడానికి మరియు సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ మీకు నమ్మిన వ్యక్తులకు మాత్రమే మీ పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వండి.రుణాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా డబ్బులు తీసుకున్నా.. వీడియోలతో బ్లాక్ మెయిల్ చేసినా,జాబ్ ఫ్రం హోం,ఇతర సైబర్ మోసలకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా నిందితులను పట్టుకునే అవకాశాలుంటాయని సీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ సిటిజన్ పిటి స్వామి,విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లలో ఉద్యోగావకాశాలు

## - నిరుద్యోగ యువతీ యువకులకు ఇది ఒక సువర్ణ అవకాశం - 108 భూపాలపల్లి జిల్లా మేనేజర్.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 06: భూపాలపల్లి కేంద్రం లో ఉన్నటువంటి వంద పడకల ఆసుపత్రి నందు 108 అంబులెన్స్ లో పనిచేయుటకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుంది. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగలరని భూపాలపల్లి జిల్లా 108 మేనేజర్ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఈఎమ్ఆర్ఐ సంస్థ. ఈఎమ్ఆర్ఐ 108 అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూన్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7వ తేదీన భూపాలపల్లి జిల్లా 100 పడకల ఆసుపత్రిలోని 108 కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు ఎమ్ఎల్టి, డిఎంఎల్టీ, జిఎన్ఎమ్, ఏ ఎన్ఎమ్, బిఎస్సి, బీజేడ్ సి, బి ఎస్సి నర్సింగ్ చేసి ఉన్న 30 ఏళ్ల లోపు వయస్సు వారు అర్హులని తెలిపారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలో ఎక్కడైనా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని ఆసక్తి గల అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు,జిరాక్స్ సెట్ తో ఇంటర్వ్యూలకు రావాలని సూచించారు.

# గోదావరిఖనిలో కూల్చివేతలకు నిరసనగా.. బిఆర్ఎస్ ఆందోళన బాట



రామగుండం నవంబర్ 6 (నిజం చెపుతాం) గోదావరిఖని పట్టణంలో.. కూల్చివేతలకు నిరసనగా, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో.. రామగుండం మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం రోజున, కార్యకర్తలతో ము ముట్టడించచారు.కూల్చివేతలు ఆపాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేయడం, ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు వాగ్వివాదం జరిగింది. •కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. కూల్చివేతల వల్ల, చిరు వ్యాపారులు, ప్రజలు నష్టపోతున్నారని, వారి బాధలు ఎవరికి చెప్పాలో.. అర్థం కాక అయోమయంలో పడ్డారని,ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిరుపేదలకు అండగా గంగరబోయిన రఘు

కురవి, నిజంచెపుతాం, నవంబర్, 06: సీరోల్ మండలం కొత్తూరు(సి) గ్రామానికి చెందిన బచ్చులకూర వెంకన్న తండ్రి నరసయ్య అనే వృద్ధుడు గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా తనకి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.,తన ఉన్న పరిస్థితుల్లో దినందినం గడవడానికి కూడా గాండంగా మారింది.,అలాంటి సమయంలో తన భార్య తనని పోషించలేక వదిలి వెళ్ళిపోయింది,పెద్ద కుమార్తె మానస వివాహం గ్రామస్తులు సహకారంతో చేశారు,చిన్న కుమార్తె మౌనిక పదవ తరగతి చదువుతూ సెలవల సమయంలో కూలి పనులకు వెళుతూ వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషిస్తుంది,ఈ తరుణంలో వారి యొక్క దీనస్థితిని గ్రామస్తులు కురవి కి చెందిన యువకుడు ఇన్స్టాగ్రామ్ రఘుకి సమాచారం అందించారు.తక్షణమే రఘు స్పందించి హైదరాబాదులో ఉండే దాత హిమబిందు రెడ్డి సహకారంతో వారికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గూడూరు సంతోష్,బండారు కార్తీక్,కటుకూరి యాకయ్య,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాదనలో ప్రతిఘటనోద్యమలను బలోపేతం చేద్దాం

## - సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హాలావత్ లింగన్న.




కురవి,నిజంచెపుతాం, నవంబర్, 06:సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలు వారోత్సవాల పిలుపులో భాగంగా ఈరోజు కురవి మండలం రాజోలు శివారు బాలు తండా గ్రామంలో కామ్రేడ్ మాలోత్ ఆలా స్మారక స్థూపం పై కామ్రేడ్ హలవత్ లింగన్నజెండా ఎగరవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కామ్రేడ్ సామా పాపయ్య,అద్యక్షతన జరిగిన సభలో డివిజన్ కార్యదర్శి లింగన్న,జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ...భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం నాటి నాటి నుండి నేటి వరకు సాగుతున్న ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న కామ్రేడ్ మాలోత్ ఆలా కు జోహార్లు అర్పిస్తూ సమాజ స్థాపనే ధ్యేయంగా 1969 నుండి నేటి వరకు రాజ్య హింస బూటకపోయిన ఎన్కౌంటర్లు భూస్వాముల గుండాల చేతిలోఅనేక వందల మంది విప్లవకారులు వీర వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినారని వారి త్యాగాలతో దున్నేవానికి భూమి కావాలనే లక్ష్యంతో 10 లక్షల ఎకరాల పోడు భూములను నరికించి వాటికి పట్టా హక్కును సాధించి పేద ప్రజలకు పంచడం జరిగిందని వారు అన్నారు.నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని దేశ సంపదను భూములను పరిశ్రమలను 89 రకాల ఖనిజ సంపదను ఆధాని,అంబానీలకు తాకట్టు పెట్టినారని,ఈ చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ముక్తకంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల గ్రామ నాయకులు కోబాల్,రవి భూక్య వీరన్న , వాల్యా,శంకర్,వెంకటాద్రి,సురేష్,నరేష్,బాలు చెంగు,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందీ కలగకూడదు..!

## - కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్.




కురవి,నిజంచెపుతాం,నవంబర్, 06:కురవి మండలం కందికోండ కందగిరి లక్ష్మి నరసింహ స్వామీ జాతర ఈ నెల 15 న, జరగనున్నందున జాతర ఏర్పాట్ల పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అదేశాల మేరకు పరిశీలించడం జరుగుతుందని, కందికోండ జాతర లో భక్తులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా చూడాలని అధికారులను కోరారు.గుట్టకు వెళ్ళే రహదారి వెంట దుమ్ము లేవకుండా జాతర రోజు ట్యాంకర్ల తో నీటిని రోడ్డు పై కొట్టాలని కోరారు. అదే విధంగా భక్తుల సౌకర్యార్థం 2 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్.పంచాయత్ రాజ్ ఎఇ శ్రీనివాస్.ఐటిడిఎ ఎఇ.కందికోండ పంచాయతీ కార్యదర్శి మద్దెల నరేష్ గౌడ్.సీరోలు మండల నాయకులు మలిశెట్టి వేణు.కురవి మండల యూత్ నాయకులు దయ్యాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కురవి రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

## - ఎన్.వి. వేణుగోపాల చారి చైర్‌పర్సన్.

కురవి,నిజంచెవుతాం,నవంబర్,06: మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని 7 న, జరుగు రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సధస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ ఎన్.వి.వేణుగోపాల చారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రజావాణిలో విద్యుత్ పునరుద్ధరణ,కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చుటం,వోల్టేజి హెచ్చుతగ్గులు,డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చడం, నూతన సర్వీసుల మంజూరు.అదనపు లోడ్ క్రమబద్ధీకరణ,సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కెటగిరి మార్పు.సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబందించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ పిర్యాదులు అందించవచ్చునని తెలిపారు.ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఎన్.వి. వేణుగోపాల చారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె. రమేష్ (మెంబర్-టెక్నికల్), ఆర్. చరణ్ దాస్ (సభ్యుడు-ఫైనాన్స్),నరేందర్ (స్వతంత్ర సభ్యుడు),ఎం.రామారావు పాల్గొంటారని తెలిపారు.



# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారంఒక ప్రకటనలో కోరారు.సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదట దశ ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశ సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. జిల్లాలో 9 మండలాల్లో 88,071ఇండ్లు సర్వే నిర్వహణకు 902 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు, సర్వే నిర్వహణకు 721 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, రిజర్వ్ లో 103 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు 71 మంది, రిజర్వ్డ్ లో 15 మందిని నియమించినట్లు తెలిపారు.ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు,గ్రామపంచాయతీకార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. సర్వేపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఎన్యూమరేటర్లు కు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఎన్యూమరేటర్లకు అవసరమైన స్టేషనరీతో కూడిన కిట్ అందచేసినట్లు తెలిపారు. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే విస్తృత సమాచారం ఇచ్చి ప్రజలు సర్వేకు అవసరమైన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించుట జరుగుతుందని తెలిపారు. ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్రప్రభుత్వంసామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్బంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మూడు స్థాయిల్లోసర్వేనుపర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మిక తనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు కలక్టర్ తెలిపారు.

# దివ్యాంగు పిల్లలు ఫిజియోథెరపీ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి...

**- డా.నిషాంత్ వెల్లడి...**




కురవి,నిజంచెపుతాం,నవంబర్ 06: కురవి మండల కేంద్రంలో ఎం.ఈ.ఓ కార్యాలయంలో ఫిజియోథెరపీ క్యాంపు లో దివ్యాంగులు విద్యార్థి,విద్యార్థినీ పిల్లలు ఎక్కువగా హాజరు కావడం జరిగింది.,వారికి పండ్లు,బిస్కెట్లు పిల్లలకు అందించారు.అనంతరం (0 నుండి 18సం) వున్న పిల్లలు ఈ క్యాప్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి బుధవారం క్యాంపు నిర్వహించబడుతున్నది,పిల్లలు సద్వినియోగ పరుచుకోవాలని డా.నిషాంత్ తెలిపినారు.కాళ్ళు,చేతులు వంకర గా ఉన్న పేషెంట్ల కు (ఆర్థోపెడిక్ ,సెరిబ్రెల్ పాల్సి) ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని అన్నారు.వారిపట్ల తగు జాగ్రత్తలు పాటించాలని పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నిషాంత్ తో పాటు ఐఇఆర్ పి లు వీరేందర్,మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అవమానించి ఉల్టా వేదింపులా?

ఏటూరునాగారం(ములుగు) నవంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మంగళవారం వరంగల్ ప్రెస్క్లబ్లో న్యూస్ కవరేజీ కోసం వెళ్ళిన జర్నలిస్ట్ని అక్కడున్న క్లబ్ బాధ్యులు అవహేళనగా మాట్లాడటమే కాక నేడుమాట్లాడుకుందామని పిలిపించి పోలీసులంటూ, కేసులంటూ బెదిరించే ప్రయత్నం చేయడం దుర్మార్గం. డీజేఎఫ్ యూనియన్ హన్మకొండ జిల్లా సభ్యులను అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టే ఎత్తుగడ వేసినట్లుగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఎటువంటి తప్పు చేయకున్నా డీజేఎఫ్కు చెందిన సభ్యులను కేసులతో ఇబ్బంది పెట్టడానికి వరంగల్ ప్రెస్క్లబ్ బాధ్యులు పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి అక్రమ కేసులను బనాయించే యత్నం చేస్తున్నట్లుగా అనుమానం వ్యక్తమవుతోంది. డీజేఎఫ్ ఎదుగుదలను ఓర్వలేక పెద్ద సంఘంగా చెప్పుకుంటున్న వారి చిన్న బుద్దులను దీటుగా ఎదుర్కొంటాం.జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం. వారి రక్షణకు,హక్కులను కాపాడుతాం.

# నరసింహుల పేట వ్యవసాయ అధికారి అవగాహన సదస్సు



నరసింహుల పేట నవంబర్ (6) నిజం చెపుదాం రిపోర్టర్ నరసింహుల పేట మండలంలోని పిచ్చి రామ్ తండా గ్రామంలో మిరప తోటలను మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మిర్చిలో కాండం కుళ్ళు తెగులును మరియు కొమ్మ కోళ్ల తెగులు ఎక్కువగా గమనించడం జరిగింది. ఈ కాండం కుళ్ళు తెగులు సోకిన మొక్కలలో భూమిపై భాగంలో కాండం మొదలు భాగంలో కాండంపై తెల్లగా బూజు వంటి పదార్థం కనిపిస్తుందనీ, దీని నివారణకు మొక్క తడిచేలా మెటలాక్సీల్ 3.3% ం క్లోరోతాలోనిల్ 33.1% లీటరు నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున పిచికారీ చేయాలనీ, దీనితోపాటు కాపర్ హైడ్రాక్సైడ్ ను లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి మొక్క మొదలు భాగంలో (డ్రెంచింగ్) బాగా తడిచేలా పోయాలనీ సూచించారు. కొమ్మ కుళ్ళు తెగులు కి మెటీరం 55 % ం ఫైర్ క్లోరోస్ట్రోబిన్ 5 % %ఔ+% ఎకరానికి 500 గ్రాములు స్ప్రే చేసుకోవాలని వివరించారు. %జూఖఅఎష్టుఖఎఫ్% ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన సిపి







రామగుండం నవంబర్ 6 (నిజం చెపుతాం) రామగుండం పోలీస్ కమీషనరేట్, పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్,ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా.. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు.రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి,కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ గారిని అడిగి తెలుసుకున్నారు.బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది.పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్,డ్రాగన్ లైట్,రోప్స్,కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్,లాఠీ,బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు,సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి.స్కూల్స్, కాలేజీ ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం,అక్రమ రవాణా,సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.

# భూమి భుక్తి విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు విప్లవ జోహార్లు

**- ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండా మాత్రమే.**

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆ రెల్లి కృష్ణ.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 6,( నిజం న్యూస్) సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలు జరపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా 5 - 9 - 2024 రాత్రి కంబాలపల్లి గ్రామంలో కామ్రేడ్ సురేష్ అన్న కామ్రేడ్ సైదులు అన్న స్మారక వర్ధంతి సభ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్ కే, బాబన్న అధ్యక్షతన జరిగింది. దీనికి ముందు గ్రామంలో భారీ ప్రదర్శన జరిపి కామ్రేడ్ సురేష్ అన్న వస్తూపం దగ్గర జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ. గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా విప్లవకారుల ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల పోడు భూములను కొట్టించి ఆదివాసులకు గిరిజనులకు ఇతర పేద ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. ఈ భూ పోరాటం ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటంలో ప్రభుత్వ నిర్బంధ కాండలో ఎంతోమంది అమృతం పొందారు. ఈ రాజ్యం నిర్వహిస్తున్న నిర్బంధ ఖండలో భాగంగా 1993 నవంబర్ ఒకటిన తెల్లవారుజామున నిరాహితులు గా ఉన్నటువంటి కామ్రేడ్ సురేష్ అన్న కామ్రేడ్ సైదులు అన్నను మహబూబాబాద్ పట్టణం శివారులో గల బీసీ కాలనీ వద్ద ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి బూటకపు ఎన్కౌంటర్ పేరుతో హత్య చేశారు. ఈ ప్రజా నాయకుడి ఎన్కౌంటర్ వార్త విని ఆనాడు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంత వాసులు జిల్లా నలుమూలల నుండి మహబూబాబాద్ పట్టణాన్ని చేరుకొని సురేష్ అన్న సైదులు అన్నలను హత్య చేసిన పోలీసులపై తిరుగుబాటు చేశారు. ఈ విధంగా దేశంలో రాష్ట్రంలో అనేకమంది విప్లవకారులు రాజ్యం విధించిన నిర్బంధ ఖండలో అమృతం పొందారు. అదేవిధంగా ఈ దేశంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి నాయకత్వంలోనే నరేంద్ర మోడీ ప్రభుత్వం విప్లవకారుల ఎడల ఒక నిర్బంధాన్ని ప్రయోగిస్తూ 2026 నాటికల్లా దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని భాహటంగా ప్రకటిస్తున్నది. దేశంలో దోపిడీ దవజెన్యాలు ఉన్నంతకాలం ప్రజా పోరాటాలు ఉంటాయని ఈ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న నాయకులను ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్య చేసినంత మాత్రాన ప్రజా పోరాటాలు ఆగవని ఆయన అన్నారు. కావున ఈ దేశంలో ఈ రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా మాయ మాటలు చెప్పి మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా ప్రజా ఉద్యమాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని చూస్తున్నారు. ఆకలి కేకలు ఉన్నంతకాలం ప్రజా పోరాటాలు ఉంటాయని ప్రభుత్వాలకు గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాజీలేని పోరాటాలతో ప్రతిఘటించాలని చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటం బలోపేతం చేయాలని అలా చేసినప్పుడే అమరవీరుల త్యాగాల గురించి చెప్పుకునే అర్హత మనకు ఉంటుందని ఆయన అన్నారు. కొందరు విప్లవ ముసుగులో సిద్ధాంతాలు వల్లిస్తూ వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యమాలను అడ్డం పెట్టుకొని వారి జీవనం కొనసాగిస్తున్నారని ఇలాంటి వారి యెడల ప్రజలు ఐక్యంగా ఉండి వారి మోసపూరిత ఎత్తుగడలను ఎప్పటికప్పుడు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను స్మరించడం అంటే వారు చూపిన బాటలో ప్రయాణించి వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లినప్పుడు మాత్రమే వారికి మనమిచ్చే నిజమైన నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాప్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు నున్న



అప్పారావు, బానోతు రాంసింగ్, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ, పార్టీ జిల్లా నాయకులు షర్ఫుద్దీన్, రామచంద్రు, ఉపేందర్, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, గణేష్ పాల్గొని మాట్లాడారు, ఇంకా ఈ కార్యక్రమంలో కళమ్మ, ఎర్రమ్మ, యశోద, సందు లింగయ్య, వీరన్న, రామన్న, వెంకన్న, రంగన్న, కొమరయ్య, సత్యం, ఎల్లయ్య, సాయిలు, భద్రయ్య, యాకయ్య, రాజాలు, గణేష్, దిలీప్, సోమన్న, అరుణోదయ కళాకారులు, అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపన్న, గుండె శీను, అశోక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 2024 సం. నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 6, (నిజం న్యూస్) ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయనున్నట్లు తెలిపారు.ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 10,2024 లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు. ఈమెయిల్లో కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర మీడియా డివిజన్ఏ ఈసీఐ. జిఓవి. ఇన్, భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింది చూపిన నిబంధనలు షరతులు వర్తిస్తాయని తెలిపారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్/సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారన్నారు. ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు తీసుకున్న ప్రసార సమయం, సామర్థ్యం, ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా



స్క్వేర్ సెంటీమీటర్లు, పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాఫీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు.టెలివిజన్, రేడియో ఎంట్రిలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి, డివిడి లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్/సోషల్ మీడియా పోస్ట్‌లు, బ్లాగ్‌లు, ట్వీట్‌లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్‌లైన్‌లో పోస్టు చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు.ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈమెయిల్ ,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు, ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని తెలిపారు.

# చెరుపెల్లి ఎస్సి( జంగాల) కాలానీలో మంచినీళ్ల బోరు ప్రారంభం

ఏటూరునాగారం(మంగపేట)నవంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మంగపేట మండలం చెరుపెల్లి ఎస్సి( జంగాల ) కాలనీ లో మంచినీళ్ల బోరు ఫెయిల్ కావడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి ఈ కాలానీకి మంచినీళ్ళ బోరు మంజూరు చేయడం జరిగింది.వెంటనే కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, మంగపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి వెంకన్న, పూజారి నరేందర్,యెంపెల్లి వీరాస్వామి, యెంపెల్లి లాలయ్య గార్లు కొబ్బరి కాయకొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మి నరసింహాస్వామి, కారం సంతోష్



## విద్యా మహాసభలను విజయవంతం చేద్దాం



**- చలో కామారెడ్డి పోస్టర్ ఆవిష్కరణ**

**- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టల దేవరాజు, అజయ్ కుమార్**

వేములవాడ, నవంబర్ 6(నిజం చెపుతాం )జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల వేములవాడ లో మండల విద్యాధికారి భూక్య బన్నాజీ చేతుల మీదుగా తెలంగాణ ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘము విద్యా మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. డిసెంబర్ ఒకటి మరియు రెండవ తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రం లో జరిగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల విద్యా మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టల దేవరాజు, ఎం పి ఆర్ అజయ్ కుమార్ లు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు, ప్రధాన కార్యదర్శి ఏం.పి.ఆర్ అజయ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు మారంపల్లి రాజయ్య, కార్యదర్శి కట్కూరి ముఖేష్, వంకాయల లక్ష్మీ రాజం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

వేములవాడ, నవంబర్ 6, (నిజం చెపుతాం) వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామానికి చెందిన జి. మంజుల అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2,50,000/- రూపాయలు మంజూరు చేపించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహారాష్ట్ర దీగ్రస్ నియోజకవర్గం పార్టీ పెద్దలను కలిసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 06 (నిజం చెపుతాం) మహారాష్ట్ర రాష్ట్రం యావత్మాల్ జిల్లాఎంపీసంజయ దేశముఖ్ ని, పవన్ జైస్వాల్ ని మర్యాదపూర్వక కంగా కలిసినా,దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్రం వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.ఈ సందర్భంగా వారు ఇరువురు దీగ్రస్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఎన్నికల ప్రచారానికి కేవలం 15 రోజులే మిగిలి ఉందని వ్యూహాత్మక ప్రచార నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్ రావు ఠాక్రే ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పెద్దలు, శివసేన పార్టీ పెద్దలు ఉద్ధౌఠాక్రే, ఎన్ సిపి పార్టీ పెద్దలు శరద్ పవర్ మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట లో పలు వివాహాలకు హాజరైన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 6 బుధవారం (నిజం చెబుతాం) గోపాల్పేట్ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ అరవింద్ మరియు లోకేష్ వివాహాలకు హాజరై ఆశీర్వదించిన నిరంజన్ రెడ్డి గారు, కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మండల అధ్యక్షుడు బాలరాజు మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ , మాజీ ఎంపిటిసి కాశీనాథ్ మాజీ కోఆప్షన్ మతిన్ రాజేష్ గౌడ్ మన్యం నాయక్, శరత్ బాబు, సురేందర్,వడ్డే గోపాల్, కాట్రావత్ కృష్ణయ్య,మాల గోపాల్,శివకృష్ణ, బాలస్వామి, మహేష్, జాను, ఓంకార్ శీను, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 06 ( నిజం చెపుతాం ):తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాళ్ళ రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ విషయాన్ని తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ వారి పరిస్థితిని అర్థం చేసుకొని ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా, భరోసాగా నిలవాలని శతాబ్ది టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి ని కోరడంతో తక్షణమే స్పందించి 3000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ విషయాన్ని ఆ కుటుంబానికి తెలియజేసి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని కోరుతూ పెరుమాండ్ల సురేష్ ఆ మృతుడి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల వాసు, నారాయణ, సాయిబాబా, అశ్వ శ్రీను, మైసయ్య, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# చాంద్ పాషా జీవితం స్ఫూర్తిదాయకం...

**- గల్ఫ్ గాయం' ఇంకెన్నాళ్లీ కన్నీళ్లు:**

**- చాంద్ పాషా అటోబయోగ్రఫీ.**

**ప్రముఖులకు అందజేత:**

జగిత్యాల జిల్లా, నవంబర్ 6, (నిజం చెపుతాం)మాజీ ఎంపి, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కి గౌడ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లురీ లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టరు సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లకు గల్ఫ్ గాయం పుస్తకం అందజేత.చాంద్ పాషా ను అభినందించిన మధు యాష్కీ గౌడ్, జీవన్ రెడ్డి, అడ్లురి లక్ష్మణ్ కుమార్ లు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి, మాజీ ఎంపి, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కి గౌడ్, ప్రభుత్వ విప్ అడ్లురీ లక్ష్మణ్ కుమార్ లను టీ పీసీసీ ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా కలిసిరెండు దశాబ్దాలుగా గల్ఫ్ కార్మికుల కోసం పోరాటం చేస్తున్న తన జీవిత గాథను, గల్ఫ్ కార్మికుల సమస్యలను గల్ఫ్ గాయం పుస్తకం రూపంలో ప్రజల ముందుకి తీసుకు వచ్చానని అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు గల్ఫ్ గాయం పుస్తక. అందజేశారు. రెండు దశాబ్దాలుగా గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, గల్ఫ్ కుటుంబాలను ఆదుకోవాలని పోరాటం చేస్తున్న చాంద్ పాషా జీవితం స్ఫూర్తిదాయకం అని చాంద్ పాషాను కొనియాడారు. ఈ సందర్భముగా గల్ఫ్ బాధితుల పక్షాన గత రెండు దశాబ్దంగా పోరాటం చేస్తున్న షేక్ చాంద్ పాషా రూపొందించిన "గల్ఫ్ గాయం లి ఇంకెన్నాల్లీ కన్నీళ్లు పుస్తకాన్ని మధు యాస్కి గౌడ్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, ప్రభుత్వ విఫ్, ధర్మపురి అడ్లురి లక్ష్మణ్ కుమార్లకు గల్ఫ్ గాయం' పుస్తకం అందించారు. ఈ సందర్భముగా షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ, గల్ఫ్ బాధితుల పక్షాన తన పోరాటానికి మద్దతుగా నిలిచిన ఎంపీగా మధు యాష్కీ గౌడ్ 2008 నుండి 2014 వరకు పార్ల మెంటులో గల్ఫ్ బాధితుల పక్షాన గళం వినిపించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో మాత్రమే పాస్పోర్ట్ అఫిసులు ఉండేవని, మధు యాష్కీ గౌడ్ ప్రోత్సాహంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని అన్ని పాత జిల్లాల్లో పాస్ పోర్ట్ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. మదుయాస్కీ గౌడ్ చోరవతో విదేశాలకు వెల్లే వారి భీమా సౌకర్యం 5 లక్షల నుండి రు.10 లక్షలకు పెంచడం జరిగింది గుర్తు చేశారు. 2009 గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డికి, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్ఆర్ఐ బోర్డ్ స్థాపించడమైనదని, అప్పుడే, ప్రస్తుత మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఎన్ఆర్ఐ శాఖ మంత్రిగా నియమించారన్నారు. మొట్ట మొదటగా అన్ని కలెక్టరేట్లలో ఎన్ఆర్ఐ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి 2014 లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది, గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రు.5 లక్షల పరిహారం అందజేయాలని పోరాటం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని గల్ఫ్ బాధిత కుటుంబాలకు రు.5 లక్షల పరిహారం సాదించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.స్వర్గీయ కొంరెడ్డి రాములు 2009 అసెంబ్లీలో వాదించి గల్ఫ్ బాదిత కుటుంబాలకు రు.1 లక్ష ఆర్థిక సాయం అందించేలా జీ 256 బిల్ పాస్ చేయించడం




లో ప్రముఖ పాత్ర పోషించారని, రెండు దశాబ్దాలుగా ఈ ముగ్గురు కాంగ్రెస్ నాయగుల అండదండలతో తాను గల్ఫ్ సమస్యలపై పోరాటం చేస్తూ, ఒడిదుడుకులను అధిగమిస్తున్ననని చాంద్ పాషా అన్నారు. గల్ఫ్ లో నా ప్రత్యక్ష అనుభవంతో పాటు, గల్ఫ్ కార్మికుల కష్టాలు ప్రత్యక్షంగా చూసి, చలించిపోయానని, తెలంగాణ ప్రజలకు గల్ఫ్ కష్టాలు కళ్లకు కట్టేలా ' గల్ఫ్ గాయం ఇంకెన్నాళ్లీ కన్నీళ్లు' పుస్తకం రాశానని షేక్ చాంద్ పాషా అన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట,నవంబర్ 6(నిజం చెపుతాం) విద్యార్థులను శాస్త్ర విజ్ఞానం పట్ల ఆకర్షితులను చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే క్రమంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2024 సంవత్సరంనకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లంతకుంట నందు మండల విద్యాధికారి శ్రీ .సిహెచ్. శ్రీనివాస్ మరియు మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమలత, పావని మరియు తిరుపతి ల చేత ఆవిష్కరించడం జరిగినది. ఈ పరీక్ష అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లోని 8 ,9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల స్థాయిలో 7 తేదీన ఉదయము 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అదే మాదిరిగా ఆయా పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను 21వ తేదీన మండల స్థాయిలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.మండలంలో ఉత్తమ ప్రతిభ నుగాంచిన విద్యార్థులను 28 వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎన్నుకోబడతారని తెలిపారు.అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను గాంచిన వారిని రాష్ట్రస్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎన్నిక కావడం జరుగుతుందని,కాబట్టి ఇట్టి మహత్తర అవకాశాన్ని



అన్ని పాఠశాలల విద్యార్థులు వినియోగించుకొని చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలను విజయవంతం చేయవలసిందిగా చెకుముకి సైన్స్ టెస్ట్ మండల బాధ్యులు వి.మహేష్ చంద్ర మరియు పి. అనిల్ కుమార్ లు తెలిపారు

# కార్మికుల సమస్యల పై ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 6 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణం పరిధిలోని ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్మా ను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలు ఓపెన్ అయి నెలలు గడుస్తున్నా ఈ రోజు వరకు మధ్యాహ్న భోజన పథకమ్ గౌరవ వేతనం విద్యార్థుల మెనూ సంబంధించిన బడ్జెట్ పెండింగ్ ఉంటుందని కార్మికులు మూడు రూపాయల వడ్డీకి తెచ్చి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి అడుక్కోవలసిన పరిస్థితి




వస్తుందని అదేవిధంగా గుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని లేదంటే అంగన్వాడి సెంటర్లకు సప్లై చేసినట్లుగా సప్లై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతనం రూ.10000/- ఇస్తామని చెప్పారని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సి . ఆంజనేయులు ఉపాధ్యక్షులు బాలస్వామి పాల్గొని మద్దతు తెలిపారు.మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు నిర్మలమ్మ, శాంతమ్మ, కళ్ళమ్మ,జహేద, నిరంజన్ బి, అన్నపూర్ణ, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల ఆన్లైన్ నమోదు వంద శాతం పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 06 (నిజం చెపుతాం)సంవత్సరం చివరి నాటికి జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ మధుమేహ వ్యాధి పరీక్షలు పూర్తి చేయాలి.గర్భిణీల ఆన్లైన్ నమోదు వంద శాతం జరగాలి.గర్భ విచ్ఛితి చేస్తున్న ప్రైవేట్ ఆసుపతుల పై అడిట్ నిర్వహించాలి.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని లేబర్ వార్డుల్లో అన్ని సదుపాయాలు సమకూర్చినందున ప్రసవాల సంఖ్య పెంచాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.వనపర్తి జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ ఉచిత మధుమేహ పరీక్షలు చేసే కార్యక్రమాన్ని మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం అయిదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరుగుచున్న ఉచిత మధుమేహ పరీక్షల నిర్వహణ కార్యక్రమాన్ని మరిన్ని ప్రాథమిక కేంద్రాల్లో విస్తరించి డిసెంబర్ చివరి నాటికి పేద ధనిక అనే సంబంధం లేకుండా 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి ఉచిత మధుమేహ పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు.గ్లూకో మీటర్ ద్వారా మధుమేహం పాజిటివ్ వచ్చిన వ్యక్తి నుండి రక్త నమూనా సేకరించి పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.వైద్య సేవల నిమిత్తం గర్భిణీల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వందశాతం జరగాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే గర్భిణుల వివరాలు సేకరించి వారి వివరాలు సైతం నమోదు చేయాలని సూచించారు. ఏ.ఎన్.సి చెకప్ మొదటి నుండి నాల్గవ ట్రెయిమిస్టర్ వరకు వంద శాతం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని లేబర్ వార్డుల్లో ఎయిర్ కండిషన్, వేడి నీళ్లకు గీజర్, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు సంఖ్య గణనీయంగా పెంచాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిల పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అక్టోబర్ మాసంలో జిల్లా వ్యాప్తంగా 713 ప్రసవాలు జరుగగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 491 ప్రసవాలు జరుగగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో 222 ప్రసవాలు జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గణాంకాలు వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 75 శాతం సీజేరియన్ ద్వారా ప్రసవాలు నిర్వహించినట్లు కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకల సదుపాయాలు కల్పించినందున అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు.గర్భిణుల రిజిస్ట్రేషన్, ఏ.ఎన్.సి చెకప్, ప్రసవాలు తక్కువగా నిర్వహించిన పి.హెచ్ సి కేంద్రాల మెడికల్ అధికారులను కారణాలు తెలుపాల్సిందిగా కలక్టర్ ప్రశ్నించారు. నిర్లక్ష్యం వీడాలని ఆదేశించారు.గర్భం దాల్చిన తర్వాత ఏదైనా వైద్య కారణాల వల్ల 6 నుండి 20 వారాల వ్యవధిలోనే గర్భస్రావం చేయించాల్సి ఉంటుందని కానీ నిబంధనలకు విరుద్ధంగా గడువు దాటిన తర్వాత గర్భ విచ్ఛితి చేసే ప్రైవేట్ ఆసుపత్రుల పై ఆడిట్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువు దాటిన తర్వాత గర్భ విచ్ఛితీ చేయించేందుకు జిల్లా కమిటీ ఆమోదం పొందాల్సి ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో ఆయుష్మాన్ భారత్ (ఆభా) నమోదు నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు.శ్యామ్



మ్యామ్ పిల్లల ఆరోగ్యం పై ప్రోటోకాల్ ప్రకారం వైద్య సేవలు అందించి జిల్లాలో స్యామ్ మ్యామ్ పిల్లల సంఖ్య తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనుమానం ఉన్న రోగులకు క్షయ వ్యాధి పరీక్షలు విధిగా నిర్వహించి క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆశా కార్యకర్తలకు వారి నిర్ణీత నమూనా దిన చర్య పుస్తకాలను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా. జయ చంద్ర మోహన్, సహాయ అధికారి డా. బి. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా.పరిమళ, డా. కే. రామచంద్రరావు, డా. ఝాన్సి, పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు అంగీకార పత్రం ఇస్తే ధాన్యం కేటాయించడం జరుగుతుంది

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 06 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని, రైస్ మిల్లర్లు అండర్టేకింగ్ ఇస్తే ధాన్యం కేటాయించడం జరుగుతుందన్నారు. బ్యాంకు గ్యారంటీ లకు వారం గడువు ఉంటుందని, ప్రస్తుతానికి అండర్టేకింగ్ ఇస్తే ధాన్యం కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పెండింగ్ ఉన్న సీఎంఆర్ అప్పగింత విషయంలో నవంబర్ చివరి నాటికి ప్రభుత్వం గడువు పొడిగించడం జరిగిందని, కాబట్టి వేగంగా ఎఫ్ సీ ఐకి బియ్యం అప్పగించాలని చెప్పారు.సమావేశంలో సివిల్ సప్లై డిఎం ఇర్ఫాన్, సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, వ్యవసాయ అధికారి గోవిందు నాయక్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు,మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 06 (నిజం చెపుతాం)బుధవారం మదనాపురం మండల పరిధిలోని బాలకిష్టాపూర్, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, అమరచింత మున్సిపాలిటీ లోని 8 వ వార్డుల్లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు.ప్రతి ఇంటికి స్టికర్లు వేయాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిగా వేయాలన్నారు.ఆత్మకూరు మున్సిపాలిటీ లో ఎన్ని బ్లాక్స్ ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, 31 బ్లాక్స్ ఉన్నాయని, వాటిలో 26 బ్లాక్స్ కి టీచర్లు ఎన్యూమరేటర్లుగా ఉన్నారని మునిసిపల్ కమీషనర్ బదులిచ్చారు.టీచర్లను పాఠశాల సమయం అయిపోయిన తర్వాతే సర్వేలో పాల్గొనాలని సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్ పాషా, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు వైద్య శిబిరం

**- బీరం సుబ్బారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్06 (నిజం చెపుతాం)విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బిసి ఏ, బి, మరియు బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు.విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీరు నిలువకుండా చూసుకోవాలని అన్నారు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని అన్నారు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా డెంగ్యూ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు విద్యార్థులకు చలి జ్వరం సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది,వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్.అంజనేయులు, ఎస్. నరేందర్ రెడ్డి వసతి గృహ సిబ్బంది వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం తేమ శాతం చెక్ చేయాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 06 (నిజం చెపుతాం)బుధవారం మదనాపురం మండల పరిధిలోని గోపన్ పేట,ఆత్మకూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు, గన్ని బ్యాగులు,టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కలెక్టర్ స్వయంగా డిజిటల్ కాలిబర్ మీటర్ ద్వారా సన్నాలను టెస్ట్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. తాలు చెక్ చేసే విధానాన్ని ప్రతి ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి తెలుసుకోవాలన్నారు. తాలు చెక్ చేసే విషయమై పీపీసీ ఇంచార్జులకు అందరికి మరోసారి సమగ్రంగా ట్రైనింగ్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఈరోజు సాయంత్రానికి హార్వెస్టర్ లందరితో మీటింగ్ ఏర్పాటు చేయాలని, వరి కోతల అంశంపై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు.ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి మిల్లర్లు అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపులో పాల్గొన్న కలెక్టర్ఆత్మకూరు మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఆభరణాలు ఊరేగింపులో పాల్గొన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్వామి వారి కండువాతో కలెక్టర్ ను ఊరేగింపులోకి సాదరంగా ఆహ్వానించారు.జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, సివిల్ సప్లై డిఎం ఇర్ఫాన్, డిసిఎస్ఓ కాశీ విశ్వనాథ్, ఎంపీడీవో సుజాత,తహసీల్దార్ చంద్ పాషా,మునిసిపల్ కమిషనర్లు,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అర్కల సాయి రెడ్డి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్) మోస్రా మండల కేంద్రంలో ఈరోజు నూతనంగా ప్రారంభించిన ఆదిత్య హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొని,డాక్టర్ అనూష రెడ్డి ఎండి గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ అర్కల సాయరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మద్దూరి మాధవ రెడ్డి,లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ నరెడ్ల నర్సింలు,బీజేపీ మండల అధ్యక్షులు మాడిశెట్టి విట్టల్,సుమంత్ రెడ్డి,మోస్రా మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మోస్రా మాజీ వార్డు సభ్యులు లింగం తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( నిజం న్యూస్)ముదిరాజులు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగిన రోజే సమాజంలో మార్పు తీసుకువచ్చి ముదిరాజుల అభివృద్ధి చెందుతారని రాష్ట్ర నాయకుడు ఆంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన ముదిరాజుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన సర్వేలో ప్రతి ముదిరాజు తమ పేరు చివరన ముదిరాజు అని ప్రకటించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాక రాజకీయంగా ఎదిగిన రోజే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతామని ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరఫ నాగరాజు, మిర్చి వెంకటయ్య, అప్పిరెడ్డిపల్లి రాము, కాకర్ల భీమయ్య లతోపాటు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మిక చట్టాలు, బాల్యవివాహాలపై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాలమేరకూ మంగళవారం వత్తుగుండ్ల గ్రామంలో కమ్యూనిటీ హాల్ వేదికలో పారాలీగల్ వాలంటీర్ హాజమ్మ, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పారాలీగల్ వాలంటీర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఉమెన్స్ హెల్ప్ లైన్లా అంశంపై చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ ముప్పు నివారణ గురించి విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహనా కల్పించారు. బాల్య విహాలు, మానసికంగా, శారీరకంగా మాటలతో హింసించడం , విద్యార్థినీ, విద్యార్థులను పీడించడం, కలవర పెట్టడం, అవమాన పరచడం వంటివి నేరంగా పరిగణించి ఆరునెలల జైలు శిక్ష లేదా వేయి రూపాయల జరిమానా విధించవచ్చు నని అన్నారు. తోటి విద్యార్థులను భయపెట్టడం ర్యాగింగ్ గా భావించవచ్చున్నారు.సైబర్ నేరాలు, హెల్ప్ లైన్స, టోల్ ఫ్రీ నంబర్స్ తదితర అంశాల పై విద్యార్థులకు వివరించారు. న్యాయవ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు ఉచిత న్యాయ సేవలు అందుతాయన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. మహిళలాలకు సంబందించిన టోల్ ఫ్రీ నంబర్స్, చట్టాలు గురించి చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులా ఉపయోగాలు గురించి ఈ విజ్ఞాన సదస్సులో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ హాజమ్మ, ఆశమ్మ, హెల్త్ వర్కర్స్, ఆంజనేయులు, గజ్జలప్ప, మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసమర్థతతోనే హిందూ దేవాలయాలపై వరుస దాడులు

**- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో రజాకార్ల పరిపాలన కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతనే హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవి దేవతలకు రక్షణ కరువైపోయిందని అన్నారు.మొన్న హిందువుల ఆరాధ్య దైవం ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను నేడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ మందిర్ లో నవగ్రహ విగ్రహాలను ద్వంసం చేయడం దారుణమని అన్నారు.ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైన పోలీసులు తమవైఫల్యం తోనే హిందూ దేవాలయాలపై వరుస దాడులు జరుగుతున్నాయని అన్నారు. భాగ్యనగరంలో హిందువుల మనోభావాలు గాయపరుస్తూ వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతుంటే అరికట్టాల్సిన పోలీసులు ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే విధంగా వ్యవహరించడం అలవాటుగా మారిందని అన్నారు. దాడికి పాల్పడ్డ టెర్రరిస్టులను మతిస్థిమితం లేని వారిగా చిత్రీకరించి, దాడులను మరింత ప్రేరేపించే విధంగా వ్యవహరించడం వల్లే వరుస ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.దాడులకు పూనుకుంటున్న దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఉపేక్షిస్తే హిందువుల ఆగ్రహాన్ని చవి చుడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇప్పటికైనా దుండగులను వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ కొత్త నాటకం, ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 (నిజం చెబుతాం) ఘట్కేసర్ లో ఆయన ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ భారతదేశంలో నూతనంగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి గోబెల్స్ ప్రచారాల ద్వారా ప్రజలను ఎప్పటికీ మత్తులో ఉంచుతూ ముఖ్యమైన అంశాల నుండి పక్కదారి పట్టిస్తూ తాము దోచుకుతిన్న గత ప్రభుత్వము బారాస చాంపియన్ అయితే వారిని వారి మాటల మాయాజాలాన్ని మైమరపించి ప్రజలను మోసం చేయడంలో నయా చాంపియన్గా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు.గతంలో ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తూ ఒక్కరోజులో చేసిన సమగ్ర కుటుంబ సర్వే చేసిన కెసిఆర్ తన సొంత పార్టీ ప్రయోజనాల కొరకు ప్రత్యర్థుల ప్రజల ఆస్తిపాస్తులు వివరాలను తన గుప్పిట్లో ఉంచుకొని నియంత పాలన కొనసాగించిన విధంగానే నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము స్థానిక సంస్థల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కేటాయిస్తామని ఆయా వర్గాలను మోసం చేస్తూ కులగణన పేరిట కొత్త డ్రామాకు తెరలేపింది అని ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు.కుల గణన పేరుతో చిత్రవిచిత్రమైన ప్రశ్నలు దాదాపు 33 పేజీలతో కూడిన వివరాలు సేకరణలో చిత్తశుద్ధి కనిపించడం లేదు అని ఇదే విధంగా కర్ణాటక రాష్ట్రంలో కులగణను జరిపినప్పటికీ వాటి అమలు జరపకుండా కర్ణాటక ప్రజలకు వంచించిన ఇప్పటికే తేటతెల్లమైంది. దేశవ్యాప్తంగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకి పతనావస్థకు చేరుతున్న దీన స్థితి నుండి ఆయా వర్గాల ప్రజలకు లేనిపోని హామీలు ఇచ్చి విభజన రాజకీయాల ద్వారా గద్దెనెక్కి దేశాన్ని మరోసారి దోచుకునే ఉద్దేశము కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత కుటుంబం గాంధీల కుటుంబానిదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలు మొదలుకొని సమాజంలో ప్రతి వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయలేక కులగణన పేరుతో కొంతకాలం పబ్బం గడుపుకొని, ఆయా రిపోర్టులు అమలులో మళ్లీ చేతులెత్తేసే పరిస్థితే ఉంటుంది తప్ప తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వలన ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆయన విమర్శించారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 06 (నిజం చెపుతాం అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలల బీఆర్ఎస్వీ కమిటీలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ...మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలలో యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఏమైంది? మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎప్పుడు నిర్మిస్తారని డిమాండ్ చేశారు.ఐజ మండల కేంద్రంలో బాయ్స్ గర్ల్స్ కాలేజ్ హాస్టల్స్ నిర్మించాలి మరియు డిగ్రీ కళాశాల ను, బి.ఎడ్ కళాశాలను, ఐటిఐ కళాశాలను, పాలిటెక్నిక్ కళాశాలను, టిటిసి కళాశాలను ఏర్పాటు చేయాలి మరియు ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి రవాణా సౌకర్యం కల్పించాలి అదేవిధంగా ఐజ మండల కేంద్రంలో బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ తిరుమలేష్, హరిహర జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ మహేష్, ఆరోరా జూనియర్ కాలేజీ ప్రెసిడెంట్ ఉపేంద్ర గౌడ్ మరియు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మత్తాలి,టౌన్ అధ్యక్షులు మాల వీరేష్,రాజు,ప్రకాష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న ఇంటింటి ప్రచారం

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 06 (నిజం చెపుతాం)దీగ్రస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం జోరందుకుంది.దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా నియమింపబడ్డ ఎమ్మెల్యే అలయన్స్ పార్టీలైన శివసేన, ఎన్సిపి పార్టీ పెద్దలతో కలిసి తమ అభ్యర్థి మాణిక్ రావ్ ఠాక్రే గారిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు.హస్తం గుర్తుకే తమ విలువైన ఓటు వేసి కాంగ్రెస్,శివసేన,ఎన్సిపి ఉమ్మడి అభ్యర్థి అయిన మాణిక్ రావ్ ఠాక్రే ని గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో అలయన్స్ పార్టీల పెద్దలు తెలంగాణ రాష్ట్ర నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఫుట్బాల్ విజేత శ్రీరాంపూర్




మంచిర్యాల అక్టోబర్ 7 (నిజం చెబుతాం ) సింగరేణి కంపెనీ లెవెల్ స్థాయిలో జరిగిన ఫుట్బాల్ క్రీడలో విజేతగా శ్రీరాంపూర్ జట్టు మరియు రన్నర్ ఆఫ్ గా అర్జీ వన్ టు జట్లు నిలిచాయి గత రెండు రోజులుగా జరుగుతున్న మందమర్రి సింగరేణి స్కూల్లో జరుగుతున్న ఫుట్బాల్ క్రీడలో శ్రీరాంపూర్ జట్టు అద్భుతమైన ప్రదర్శనను కనపర్చి విజేతగా నిలవడం జరిగింది మొదట శ్రీరాంపూర్ జట్టు బెల్లంపల్లి మందమల్లి టీం ను తర్వాత కొత్తగూడెం టీం ను ఓడించి ఫైనల్ కి చేరి ఆర్ జి వన్ టు టీంను ఓడించి విజేతగా నిలవడం జరిగింది శ్రీరాంపూర్ జట్టును స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్ గారు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సకినాలా నర్సయ్య గారు ఇండోర్ కెప్టెన్ తోట సురేష్ గారు అభినందించడం జరిగింది కార్యక్రమంలో కెప్టెన్ తిరుపతి చిన్నన్న ఎద్దు సదయ్య రమేష్ రాజ్ కుమార్ నరేందర్ శ్రీకాంత్ ప్రసాదు శశికాంత్ రాజేశం వంశీ చారీ పాల్గొనడం జరిగింది

# ఆర్టిజన్ కార్మికుల కుటుంబాల్లో వెలుగు నింపడమే 1104 ధ్యేయం



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (నిజం న్యూస్)నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో మంగళవారం పడమటి ఆంజనేయా స్వామి దర్శించుకున్నారు. 1104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సేకరణ కార్యక్రమాన్ని ప్రతి ఏడు మాదిరిగా మక్తల్ సబ్ డివిజన్ అత్యవసర సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ నారాయణపేట డివిజన్ నాయకత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు అర్టిజన్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు కార్మిక సంఘాల నాయకులు ఆర్టిజన్ కార్మికుల ను తప్పు దారి వెళ్ళుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆర్టిజన్ కార్మికులు ఎవ్వరూ తొందర పడవద్దని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు అన్నారు. 1104 యూనియన్ విద్యుత్ కార్మికుల హక్కుల కోసం పోరాడే ఏకైక యూనియన్ అన్నారు . స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన యూనియన్ 1104 చరిత్ర తెలుసు కోవాలని సూచించారు. ఇటీవల ట్రాన్స్ కో విద్యుత్ యాజమాన్యం దృష్టి కి 54 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని 1104 తీసుకు పోయిన విషయాన్ని కార్మికులకు తెలియ పర్చారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్ కార్మికులకు అన్ని హక్కులు కల్పాంచే వరకు పోరాడుతుందన్నారు. ఐదేళ్ళయినా గ్రేడ్ చెంజ్ కాలేదని కావున గ్రేడ్ చెంజ్ చేయాలని డిమాండ్ చేశారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఈ.ఎల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ కో అధికారుల దృష్టి లో మీ సమస్యలు ఉన్నాయి. తొందరపడి వాట్సాప్ లో వచ్చే వైరల్ నమ్మవద్దని సాయిబాబా హితవు పలికారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ ఉమ్మడి జిల్లా కు చెందిన రీజీయన్ అధ్యక్షులు స్వామి, కార్యదర్శి పాండు నాయాక్ , అడిషనల్ సెక్రటరీ యాదయ్య గౌడ్, మహబూబ్నగర్ డివిజన్ సెక్రెటరీ శ్రీనివాస్, నారాయణపేట డివిజన్ అధ్యక్షులు మొలప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీ రవీంద్ర చారి, డిస్కమ్ కార్యవర్గ సభ్యుడు గోవిందరాజు, కోశాధికారి బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 (నిజం చెబుతాంమాజీ మంత్రులు మహ్మద్ అలీ, శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కే పి వివేకానంద్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,ఈ ప్రెస్ మీట్ లో కేటీఆర్ మాట్లాడుతూ..సాగునీటి రంగంలో కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారు. దేశంలో ఎవరూ చేయని విధంగా కాళేశ్వరం కట్టారు. వాయువేగంతో తెలంగాణలో సాగునీళ్ల ప్రాజెక్ట్ లు కేసీఆర్ గారు నిర్మించిన విషయం మీకు తెలుసు. కానీ అప్పట్లో మేఘా ఇంజనీరింగ్ సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కమీషన్ల కోసమే అంటూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా మేఘా కృష్ణారెడ్డిని పొలిటికల్ మాఫియా అంటూ కామెంట్ చేశారు. ఏ కంపెనీని ఆంధ్రా కంపెనీ అన్నారో.. ఏ కంపెనీనిని ఈస్ట్ ఇండియా అన్నారో, ఏ కంపెనీ అరాచక కంపెనీ అన్నారో ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు. హైదరాబాద్ కు నీళ్లు తీసుకురావటానికి మేము సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టాం. కానీ ఈ ప్రభుత్వం. మున్సిపల్ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోలేదు.సుంకిశాలలో మేఘా కంపెనీ క్రిమినల్ నెగ్లిజన్స్ కారణంగా రిటైనింగ్ వాల్ కూలిపోయింది. ఈ విషయాన్ని అసలు బయటకు తెలియకుండా ముఖ్యమంత్రి సహా ప్రభుత్వం దాచి పెట్టింది. ఎందుకు దాచి పెట్టారో చెప్పాలంటూ నేను గతంలోనే డిమాండ్ చేశాను. ప్రమాదం పై జ్యూడిషీయల్ ఎంక్వయిరీ కోరాను, కంపెనీని బ్లాక్‌లిస్ట్ చేయాలని అడిగాను. మేడిగడ్డ ఘటనతో కాళేశ్వరంలో లక్ష కోట్లు నీళ్లలో పోశారంటూ ప్రచారం చేసిన ఈ కాంగ్రెస్ వాళ్లు సుంకిశాల ప్రమాదాన్ని మాత్రం దాచి పెట్టారు. మొత్తం సంఘటనలో నలుగురు అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. అంతేకానీ కంపెనీని బ్లాక్‌లిస్ట్ చేయలేదు.కాంగ్రెస్ నేత వివేక్ వెలుగు పేపర్ లోనే మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్ లో పెట్టాలని కమిటీ రిపోర్ట్ ఇచ్చినప్పటికీ చర్యలు లేవని రాశారు. నేటికి చర్యలు ఎందుకు తీసుకోవటం లేదంటూ%ౌ%సుంకిశాల యోమయమంటూ కాంగ్రెస్ నేత పత్రికలోనే వార్త వచ్చింది. ఏ కంపెనీని ఈస్ట్ ఇండియా కంపెనీ అని ముఖ్యమంత్రి అన్నారో అదే కంపెనీ పై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు. మీరు వేసిన విచారణ కమిటీయే మేఘా కంపెనీని బ్లాక్‌లిస్ట్ లో పెట్టాలని రిపోర్ట్ ఇచ్చింది. కానీ దొంగలు, దొంగలు కలసి ఊళ్లు పంచుకున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మేఘా సంస్థ కు రాష్ట్రంలోని ప్రాజెక్ట్ లను కట్టబెడుతున్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ. 4350 కోట్ల టెండర్ ను మేఘా సంస్థకు అప్పగించావు. బ్లాక్‌లిస్ట్ లో పెట్టాలని చెప్పిన సంస్థకు ఎందుకు కాంట్రాక్ట్ కట్టబెట్టావు?సుంకిశాల ప్రాజెక్ట్ విషయంలో మేఘా సంస్థ పై చర్యలు తీసుకొని కాంట్రాక్ట్ రద్దు చేయాలి. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా పెద్ద కుంభకోణమే. దానిని కూడా రద్దు చేయాలి. అమృత్ టెండర్ల ముఖ్యమంత్రి బావమరిదికి రూ. 11 వందల కోట్ల పనులను ఎలా ఇస్తారంటూ కేంద్రమంత్రి నేను ఉత్తరం రాస్తే ఇప్పటి వరకు స్పందన లేదు. గౌతమ్ అదానీ కొడుకుతో నాలుగు గంటల పాటు రేవంత్ రెడ్డి ఇంట్లోనే చర్చలు జరిపారు. మోడీ కోసం దామగుండ, అదానీకి సిమెంట్ ఫ్యాక్టరీ, మేఘా కృష్ణా రెడ్డికి అన్ని ప్రాజెక్ట్ లు ఇస్తున్నారు. రాయదుర్గంలో 84 ఎకరాలను కూడా ఆదానీకి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఎవ్వరు, ఎప్పుడు అరెస్ట్ అవుతారో మంత్రి చెబుతాడా ? వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా%ౌ%సర్కస్ నడుపుతున్నారా? ఈ బీజేపీ, కాంగ్రెస్ నాయకుల బాగోతాలను బట్టలిప్పి ప్రజల ముందు నగ్నంగా నిలబెడతాం.




## శ్రీ నల్ల పొచమ్మ అమ్మవారి ఆలయం పునఃనిర్మాణానికి విరాళం అందించిన మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 (నిజం చెబుతాం) రామాంతపూర్ డివిజన్ విశాల్ దగ్గర ఉన్న శ్రీ నల్ల పొచమ్మ అమ్మవారి ఆలయ పునఃనిర్మాణానికి విరాళంగా, గురువారం 7 తన జన్మదినం సందర్బముగా రూ .1,50,000/- ఒక లక్ష యాభై వేలరూపాయలను మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆలయ కమిటీకి ఇవ్వటం జరిగింది,ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ ,చాంద్ పాషా ,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ,శంకర్ అన్న,తూట్ నరసింహ , చంబు సాయి ,మనీష్ , మద్దురి శ్రీనివాస్ , సాగర్, ఆపిల్ శ్రీనివాస్, నందు,సురేష్ తదితరులు పాల్గోన్నారు,

## మమత ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఘనంగా నందమూరి తారకమరామారావు జన్మదిన వేడుకలు

### - వృద్ధులకు బెడ్ సీట్లు పంపిణీ చేసిన గడ్డం రవికుమార్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్, నవంబర్ 6 ( నిజం చెబుతాం ) స్వర్గీయ నందమూరి జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను మమత ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఎం.డి. షర్ఫుద్దీన్( శబ్బు ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సినీ రంగంలో అడుగుపెడుతున్న నందమూరి జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలకు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామంతపూర్ మమత ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం రవి కుమార్ , స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గంటాడి కృష్ణ , ఎండి ముస్తాక్ లతో కలిసి వృద్ధులకు బెడ్ సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ లు మాట్లాడుతూ శని రంగంలో అరగ్రేటం చేస్తున్న నందమూరి తారకమరామారావు తాత రామారావు లాగే అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోడుప్పల ఘనంగా ప్రారంభమైన "సమగ్ర కుటుంబ సర్వే"

### - ముఖ్య అతిథిగా మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 (నిజం చెబుతాం) తెలంగాణాలో కుల గనన దేశానికీ ఆదర్శముగా నిలుస్తుంది అని ఏ కులం వారు ఎందరు ఉన్నారో తెలిస్తేనే రిజర్వేషన్ సక్రమంగా అమలవుతుంది మరింత మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగ పడుతుంది, దేశంలో కులాల లెక్కలు సమగ్రంగా ఏ రాష్ట్రంలో కూడా లేవు స్థానిక సంస్థలైన పంచాయతీ మున్సిపల్ ఎన్నికలలో ఏ కులం వారికి ఎన్ని స్థానాలు రిజర్వేషన్ చేయాలన్నది ఈ కులగనన ఉపయోగపడుతుంది అని మేయర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమంలో భాగంగా బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ కమీషనర్ రామలింగం, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి ,కొత్త చందర్ గౌడ్ ,సుమన్ నాయక్,బింగి జంగయ్య యాదవ్,చీరాల నర్సింహా,అంజలి శ్రీధర్ గౌడ్,బొమ్మక్ కళ్యాణ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, డి.ఈ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు ఇంటింటి కుటుంబ సర్వే కిట్లను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 (నిజం చెబుతాం) సైనిక్ పూరి లోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో సామాజిక ,ఆర్థిక , ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్నపత్రాలను విడుదల చేసి అనంతరం ఎన్యుమరెటర్ లకి ఇంటింటి కుటుంబ సర్వే కిట్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీసీ జగన్ జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## పినపాక లో అమరవీరులకు నివాళి



తల్లాడ నవంబర్ 06 (నిజం చెప్తాం న్యూస్):- తల్లాడ మండలం పినపాక గ్రామంలో భారత విప్ల ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు ఫోటోకు పూలతో నివాళు లర్పించారు. అమరులు చంద్ర పుల్లారెడ్డి నాగిరెడ్డి కొల్లా వెంకయ్య రామ నరసయ్య విక్రమ్ బాటన్న లింగన్న ధర్మాన్న దొరన్న రాయల సుభాష్ చంద్రబోస్ డివి కృష్ణన్న రాయల చంద్రశేఖర్ ఎల్లన్న ఎంతోమంది అమరవీరులు పేదల రాజ్యం కోసం నిండు ప్రాణాన్ని పణంగా పెట్టారు వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా మోదిన్సా లింగయ్య నాగేశ్వరరావు అప్పారావు నాగులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.87 కోట్ల విలువ గంజాయి దహనం

### - భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ పరిధిలో 750 కేజీల గంజాయి దగ్ధం.



భద్రాచలం నవంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రూ. 1.87 కోట్ల విలువ చేసే 750 కిలోల గంజాయిని బుధవారం దాహనం చేశారు.భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 34 కేసుల్లో పట్టుబడినగంజాయిని.ఏ.డబ్ల్యు.ఎం.కన్సటింగ్ లిమిటెడ్ తల్లేడ మండలం గోపాల్‌పేట్ గ్రామంలో ప్రభుత్వ అనుమతి పొందిన దహన కేంద్రాంలో గంజాయిని దగ్ధం చేయించారు.గంజాయి దహనానికి ఖమ్మంజిల్లా డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలిచ్చారు.గంజాయిని దహనం చేసే సమయంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి,అసిస్టేంట్ కమిషనర్ గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య,భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా ఉన్నారు.గంజాయిని దగ్ధం చేయించిన సిబ్బందిని ఖమ్మం జి ల్లాఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## బారాస భద్రాచలం మండల కన్వినింగ్ కమిటీ ఎన్నిక

### - భద్రాచలం కన్వీనర్ గా ఆకోజ్ సునీల్.



భద్రాచలం నవంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రాష్ట్ర సమితి భద్రాచలం మండల కన్వీనర్ కమిటీని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బుధవారం ప్రకటించారు. గత నెలలోనే అన్ని కమిటీలను రద్దు చేస్తూ రేగా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే ఈ తరుణంలో భద్రాచలం కన్వీనర్ గా ఎవరిని నియమిస్తారా అన్న ఉత్కంఠకు తెరదించుతూ భద్రాచలం బారాస కన్వీనర్ గా ఆకోజ్ సునీల్ కన్వీనర్ గా రేపాక పూర్ణచంద్రరావుని కో కన్వీనర్ గా ప్రకటిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా పనిచేసిన సునీల్ ఆ పార్టీకి రాజీనామా చేసి బారాసాల్లో చేరిన విషయం తెలిసిందే చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టిన సునీల్ బారాసాలు చేరిన అతి కొద్ది కాలంలోనే కన్వీనర్ గా ఎదగటం పట్ల పలు రాజకీయ ప్రముఖులు అభినందిస్తున్నారు.నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతా సునీల్ బారాస కన్వీనర్.భారత రాష్ట్ర సమితి భద్రాచలం కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు రేగకాంతరావుకి పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కి అదేవిధంగా భద్రాచలం నియోజవర్గ సీనియర్ నాయకులు మాని రామకృష్ణ తుమ్మలపల్లి ధనేశ్వరరావు తదితర నాయకులకు కృతజ్ఞతలు. పార్టీ నాయకత్వం నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను.6 గ్యారంటీల మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టు పాత కొత్త నాయకులను కలుపుకొని ప్రతిపక్ష పాత్రను పోషిస్తాం భద్రాచలం పట్టణంలో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజలను కార్యకర్తలు కలుపుకొని పోరాటాల రూపొందించి ముందుకు వెళ్తాం.

## కన్వీనర్. కో కన్వీన ర్లు.. వీరే..

### - బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటి ఎన్నిక..



చర్ల నవంబర్ 6 (నిజం న్యూస్ ) భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో మండల బిఆర్ఎస్ పార్టీ నూతన ఎన్నిక జరిగింది కన్వీనర్ గా దొడ్డి తాతారావు కో కన్వీనర్ గా అయినవోలు పవన్ కుమార్ లను నియమించడంపట్ల చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్లు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ కమిటీని ఏర్పాటు చేసి పార్టీ బలోపే తానికి కృషి చేస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని పటిష్ట పరిచి కార్యకర్తలను సైనికులుగా తయారు చేస్తామని పార్టీ నాయకులకు కార్యకర్తల కు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా పాటు పడతామని తెలియజేశారు. మా మీద ఎంతో నమ్మకంతో పార్టీ బాధ్యతలు మాకు అప్పగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్. మానెం రామకృష్ణ లకు చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు

## పదో తరగతి విద్యార్థులకు ఆంగ్ల మెటీరియల్ అందజేత



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( నిజం న్యూస్) ఈరోజు బిజ్వార్ ఉన్నత పాఠశాల యందు పదో తరగతి విద్యార్థుల కోసం కూతురు జన్మదినం సందర్భంగా అదే గ్రామానికి చెందిన లయన్ మార్కెట్ రవికుమార్ గౌడ్ గారు ఇరవై రెండు వెయ్యిల రూపాయలతో 64 మంది విద్యార్థులకు ఆంగ్ల మెటీరియల్ ను అందించడం జరిగింది.పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు గోపాల్ గారి అభ్యర్థన మేరకు పేద గ్రామీణ విద్యార్థుల అభివృద్ధి కోసం సేవా భావంతో రవికుమార్ గౌడ్ గారు మెటీరియల్ అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.కూతురు జన్మదినం సందర్భంగా విద్యార్థులు చిత్రపటంతో కూడిన మెమొంటోను జ్ఞాపికగా అందించారు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తను ఎప్పటికీ అండగా ఉంటామని అలాగే విద్యార్థులందరూ బాగా చదివి వారి జీవితాంలో ఉన్నత స్థానానికి వెళ్లాలని అలాగే పుట్టిన ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ బట్టడ్, ప్రెసిడెంట్ జి ఆర్ రెడ్డి ,ట్రెజరర్ లయన్ మోహన్ కుమార్ , సెక్రెటరీ లయన్ బాలాజీ కంబ్లే , లయన్ సదానంద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ రమేష్ గోపాల్ నాగరాజు గజలప్ప హర్షద్ సరిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## బుగ్గారం మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరు



బుగ్గారం నవంబర్ 06(నిజం చెప్తాం) బుగ్గారం మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి మరియు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన 25 మంది లబ్దిదారులకు 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ చెక్కులను,మరియు 7లక్షల 61వేల 5వందల రూపాయల విలువ గల 30 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలసి ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రెవెన్యూ అధికారి



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ నవంబర్(6నిజాంసాగర్ మండలంలో బుధవారం రోజున నరసింగరావుపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మండల రెవెన్యూ అధికారి బిక్షపతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులతో వరి ధాన్యం దళారులకు ఇవ్వకూడదని రైతులను కోరారు ప్రభుత్వం ఇచ్చిన గిట్టుబాటు ధరకు ఇవ్వాలని రైతులకు సూచించారు మరియు కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యమును పరిశీలించి కాంటవేయాలని బస్తాలు నింపిన ధాన్యమును సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు మరియు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారి జ్యోతి రమేష్ గౌడ్ రాజబోయిన అంజయ్య సుబ్బరి నారాయణ మతముల సాయిలు ఇడికి కాషా గౌడ్ బొట్ల సాయిలు లొద్ద పోచయ్య మరియు రైతులు పాల్గొన్నారు

# భద్రాద్రిలో రేపు హుండీ లెక్కింపు:ఈవో



భద్రాచలం నవంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రిశ్రీసీతారామచంద్రస్వామిదేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు దేవస్థానంలో ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ పోలీస్ శాఖ అధికారులు గమనించి ఉండి లెక్కింపు కార్యక్రమానికి సహకారంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి




**- భద్రాచలం లో ఇసుక ర్యాంపుని ప్రారంభించాలి**

**- ఎంబి నర్సారెడ్డి సిఐటియు కన్వీనర్.**

భద్రాచలం నవంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కూలి దొరకక పస్తులు ఉంటున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి పట్టణంలో వెంటనే ఇసుక ర్యాంపుని ఏర్పాటు చేసి భవనిర్మాణ కార్మికులకు పని చూపించాలని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నరసారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయం లో సిఐటి నాయకులు నకరికంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన పట్టణ జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుఎంబినర్సారెడ్డి ,పాల్గొని కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాచల%శ్రీ% పట్టణం మీద ఏ ప్రభుత్వాలు మారిన ఎవరికీ కూడా ఎటువంటి ప్రేమ లేని పరిస్థితుల్లో అభివృద్ధికి నోచుకోవటం లేదు సుమారు 5000 మంది భవన నిర్మాణ కార్మికులు భద్రాచల పట్టణంలో నివాసం ఉంటున్నారు వారికి ఏ విధమైన ఉపాధి లేక అనేక రాష్ట్రాలకి, పట్టణాలకు ,వలసలు పోతున్నారు దీనికి కారణం ప్రధానంగా అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్లు పక్కనే గోదావరి పారుతూ కావలసినంత ఇసుక మేట వేసి ఉన్న దాన్ని తీసుకొని భవనాలు నిర్మించుకోవడానికి వీలు లేనటువంటి దిక్కుమాలిన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి దీనికి కారణం భద్రాచల పట్టణంలో ఇసుక ర్యాంపు లేకపోవడం కారణం దాని వలన అనేకమంది ఇతర మార్గాల ద్వారా ఎక్కువ రేటు చెల్లించి ఇసుక కొనుగోలు చేయటం అది కూడా ఎవరైనా పట్టుకుంటే ఫైన్ లు కట్టడం దీనివలన ఇక్కడున్న కార్మికులకి పని దొరకటం లేదు కనీసం రేపు రాబోయే కాలంలో ప్రభుత్వం మంజూరు చేస్తామని చెబుతున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కావలసిన ఇసుక లేనందున ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది ప్రస్తుతం ఈపరిస్థితి ఉన్నందున వెంటనే స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శ్రీ% వెంకటరావు ఎన్నికల ముందు చేసిన వాగ్దానానికి అనుగుణంగా ఇసుక సరఫరాకు చర్యలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వ అధికారులు రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఇసుక రాంపును ప్రారంభించి స్థానికులకు తక్కువ రేటుకు ఇసుకను సరఫరా చేయాలని సిఐటియు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేసినారు లేనియెడల భవన నిర్మాణ కార్మికులను స్థానిక ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి ,బండారు శరత్ బాబు ,జి లక్ష్మణ్, అప్పారీ రాము,డి రామకృష్ణ,గుంజచెన్నకేశవులు ,గజ్జల రాజు, పిలకశివమ్మ, అజయ్ కుమార్ ,రాయల రాములు , శ్రీనివాస్ ,ఆది, పోసి , నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో చట్టాలు అనేవి భూస్వాముల చుట్టాలుగా మారుతున్నా



**- న్యూ డెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్ ఆవేదన వెక్తం చేశారు**

భద్రాచలం నవంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలం గోదారి పక్కనే ఉన్న కూర గడ్డ భూములు మొత్తం భూస్వాముల చేతుల్లో ఉన్నాయని అవి ఆదివాసి ప్రజలకు పంచాలని చర్ల తాసిల్దారు శ్రీనివాస్ కి వినతి పత్రం అందించడం జరిగిందిబుధవారంచర్ల మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు నిర్వహించడం జరిగిందిధర్నా కు ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు గొంది ముయన్న అధ్యక్షత వహించగా ముసలి సతీష్ మాట్లాడుతూ ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న ఆదివాసి హక్కులని కాలరాస్తూ పీసా,1/70 యాక్ట్ లను తుంగలో తొక్కుతూ ఇక్కడే పుట్టి పెరిగిన ఆదివాసీల్ని పక్కకు నెడుతూ భూస్వాముల చేతుల్లోకి తరలిస్తున్నారని అట్టి భూములను ఇవ్వమని అడిగిన చట్టాలు వర్తింప చేయండి అని చెప్పిన పాలకులుప్రజాప్రతినిధులు. పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. దండుపేట కొత్తపల్లి లింగాపురం కొంపల్లి సి కొత్తూరు ఆనంద కాలనీ కత్తి గూడెం ఆదివాసీ ప్రజలు ఎన్నో ఏళ్లుగా కూడు గూడు నోచుకోకుండా భూస్వాముల చేతుల్లో వెట్టిచాకిరి చేస్తూ జీవితం సాగిస్తున్న ఆదివాసీలకు ఇక్కడ భూములు లేవు గాని ఎక్కడ నుంచే వచ్చిన భూస్వాములకు వేల ఎకరాలు ఎలా వచ్చాయో తెలపాలని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఆదివాసుల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నప్పటికీ అవి ఉన్నోడికి చుట్టాలుగా మార్చుకుంటున్నారు తప్పితే నిజమైన ఆదివాసీలకు న్యాయం జరగడంలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణమే భూస్వాముల చేతుల్లో ఉన్న భూములను ఆదివాసి ప్రజలకు పంచాలని లేకుంటే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివాసి ప్రజలకు పంచుతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం అధ్యక్షుడు దుబ్బరాజు కార్యదర్శి పునెం రవి కిరణ్ కోరం చిన్న ముత్యాలు కాక వీరన్న ఇర్పా అరుణ్ కుమార్ సబ్కా అశోక్ కాక వెంకటేష్ దుబ్బ సమ్మయ్య మహిళా సంఘం నాయకురాలు తెల్లం సుశీల ఇర్ప సారమ్మ బంధ సంధ్య కోరం భద్రమ్మ సోడి సూర్య భవాని పి అనూష ఇర్పా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం మండల దీక్షలప్రారంభం

**- వేలసంఖ్యలో అయ్యప్ప దీక్ష స్వీకరణలు!**

**- శరణ ఘోషతో మార్మోగుతున్న భద్రాద్రి హరిహర క్షేత్రం..**

భద్రాచలం నవంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప. మన భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కార్తీక మాస మొదటి బుధవారం కావడంతో నేడు అత్యంత భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామి మాల దీక్షాపరులతో అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. నేడు 06-11-2024 సుమారు 800 మంది భక్తులు మాల స్వీకరించడం విశేషం. తెల్లవారుజామున 4:00 గంటల నుండి మాల దీక్షా స్వాములతో ఆలయ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది, కార్తీక మాసం ప్రారంభం అవ్వడం మెదటి బుధవారం కావడంతో అత్యధికమంది దీక్ష స్వీకరణ చేశారు. గత మూడు రోజులగా సుమారు1500 మంది దీక్ష స్వీకరించడం జరిగింది. అనంతరం 8:30 గంటల నుండి శ్రీ అయ్యప్ప స్వామి వారికి ఆలయ నంబూద్రి శ్రీ అరుణ్ రామచంద్రన్ నేతృత్వంలో ప్రత్యేక అభిషేకం, అలంకరణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినారు. ఆలయ అర్చకులు కొత్తలంక సంతోష్ శర్మ ఆధ్వర్యంలో గణేశుడికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు."భద్రాద్రి హరిహర క్షేత్ర" శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, నవగ్రహ మండపం తరపున శ్రీ శివన్ గురు స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్న నిత్యబుధవార అన్నప్రసాద వితరణ లో భాగంగా నేడు సారపాక.ఐ.టి.సి. పేపర్ బోర్డ్స్ కంపెనీ ఎంప్లాయిస్ కాలనీ వాసులు పోలిన శివ స్వామిరేగళ్ళ నరసింహ రావుస్వామినాసిన సతీష్ స్వామిబాసం వెంకట్ రెడ్డి స్వామిచిలకాల నరేష్ స్వామితోటకూర రాజేష్ ఖన్నా స్వామి.బొంతు నాగశేషు స్వామి.బయ్యారపు రామచంద్ర రావుస్వామితాతా శ్రీనివాస్ రావువంటశాల రామా రావు స్వామిఆకుకూరల కొండా స్వామిమదమంచి సంజయ్ స్వామి సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా దాతల ఆధ్వర్యంలో అన్ననైవేధ్య కార్యక్రమం నిర్వహించినారు. ప్రాంగణంలో అయ్యప్ప మాల, శివమాల,రామ మాల స్వీకరించిన సుమారు 800 మందికి ప్రత్యేకంగా, వివిధ ప్రదేశాల్లో ఉన్న సుమారు 25 మందికి పాకెట్స్ రూపంలో, ప్రాంగణం లో సుమారు 400 మందికి భక్తుల,




యాత్రికులకు అన్న ప్రసాదాన్ని అందిచడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యుల పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.**

**- టి.టిడిపికి పూర్వ వైభవం తీసుకువస్తాం.**




బోనకల్ : నవంబర్ 6. నిజం చెపుతాం: ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ గావించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తో పాటు మరణించిన వారికి తక్షణసాయంగా పదివేల రూపాయలు పార్టీ ప్రకటించినట్టు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రధాన ప్రతిపక్షంగా టిడిపి ఉండబోతుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా నాయకులు భాగం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ముందంజలో ఉండాలని గ్రామస్థాయి నుంచి సభ్యత్వ నమోదుకు ప్రణాళిక రూపొందించి దానికనుగుణంగా పనిచేయాలని అన్నారు. జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన రామనాథం ను బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా తో ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శుభ సూచకంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైనేని రవికుమార్, తూము పురుషోత్తం, రావూరి మంగయ్య, బంధం హుస్సేన్, మామిళ్ళ నరసింహారావు, మండేపూడి గోర్కే, పారా వెంకటేశ్వరరావు ఎస్.కె ఖాసిం మండెపూడి మోహన్ రావు, బొగ్గవరపు రామచంద్రయ్య, పులగం హనుమంతరావు, కంచేటి వెంకటేశ్వర్లు, ఏనుగు శంకర్రావు ఏనుగు రంగా, బంధం అనిల్, సాదినేని సీతారామకృష్ణ,బంధం అనిల్, కొమ్మినేని సైదయ్య,తూటి పల్లి శ్రీను, చిత్రాల వెంకటేశ్వర్లు,రాచ బంటి నవీన్,చావ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే ఏ దైనా సాధించవచ్చు.. సి ఐ.రాజు వర్మ క్రీడా పోటీల్లో సత్తా చాటిన.. మన్యం విద్యార్థిని. శ్రీవిద్య దొర..






చర్ల నవంబర్ 6 (నిజం న్యూస్ ) పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని సీఐ రాజు వర్మ అన్నారు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ నేషనల్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండల లోని అటవీ ప్రాంత ఉయ్యాల మడుగు గ్రామానికి చెందిన మడకం శ్రీవిద్య దొర 80 మీటర్ల హార్డిల్స్ లో బంగారు పతకం సాధించడం పట్ల సీఐ రాజు వర్మ విద్యార్థిని అభినందించి శాలువతో సత్కరించి నగదు పురస్కారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ అటవీ ప్రాంతం విద్యార్థిని క్రీడా పోటీల్లో బంగారు పతకం సాధించటం. డిసెంబర్ నెలలో ఒరిస్సా భువనేశ్వర్లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు విద్యార్థులు చదువుల్లో. క్రీడల్లో రాణించాలని తల్లిదండ్రులకు గురువులకు మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.

# అమరవీరుల ఆశయ సాదనలో ప్రతిఘటనోద్యమాలను బలోపేతం చేద్దాం

**- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్**



తిరుమలాయపాలెం నవంబర్ 6 నిజం చెపుతాం న్యూస్,,సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబర్ ఒకటి నుండి తొమ్మిది వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరపండి పిలుపులో భాగంగా ఈరోజు తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మరణించిన మామిడాల శివయ్య,చిర్ర చంద్రయ్య స్థూపం పై జెండా గ్రామ కార్యదర్శి గుండమల్ల రామారావు ఎగరవేసి నివాళులర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం నాటి నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 1949 లో అసువులు బాసిన మామిడాల శివయ్య చిర్ర చంద్రయ్య కు జోహార్లు అర్పిస్తూ సమాజ స్థాపనే ధ్యేయంగా 1969 నుండి నేటి వరకు రాజ్య హింస బూటకపోయిన ఎన్కౌంటర్లు భూస్వాముల గుండాల చేతిలోఅనేక వందల మంది విప్లవకారులు వీర వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినారని త్యాగాలతో దున్నేవానికి భూమి కావాలనే లక్ష్యంతో 10 లక్షల ఎకరాల పోడు భూములను నరికించి వాటికి పట్టా హక్కును సాధించి పేద ప్రజలకు పంచడం జరిగిందని అన్నారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని దేశ సంపదను భూములను పరిశ్రమలను 89 రకాల ఖనిజ సంపదను ఆధాని,అంబానీలకు తాకట్టు పెట్టినారని ఈ చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండలకార్యదర్శి గొర్రెపాటి రమేష్, డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగ నాగయ్య, పేర%శ్రీ% వెంకటేశ్వర్లు, బ్రహ్మచారి, పేరాల శ్రీకాంత్, పోటు పెంటయ్య, నాగేశ్వరావు,బాబు, గుండుమల్ల రామారావు ,కృష్ణ , మాల్సూరు ,పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి సమగ్రకుటుంబ సర్వే ను విజయవంతం చేయండి



తిరుమలాయపాలెం నవంబర్ 6 నిజం చెబుతాం న్యూస్,, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ యువజన నాయకులు కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించనున్న ఈ సర్వేకు ప్రజలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

**- 175 కుటుంబాలు ఒక బ్లాక్ గా విభజన రోజువారి సర్వే ప్రణాళికా శాఖకు పురోగతి నివేదిక**



నవంబర్ 7 (నిజం చెపుతాం న్యూస్):వైరాప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర కుటుంబ సర్వే ఈనెల 6 నుండి 22వ తారీకు వరకు తెలంగాణ ప్రజల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల తదితర వివరాలను సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుండి ప్రారంభమైంది కుటుంబ సర్వే ప్రక్రియను సులభతరంగా చేసేందుకు 175 ఇండ్లను ఒక బ్లాక్ గా విభజించి ఎన్యుమరేటర్లకు కేటాయించారు ఈ బ్లాకుల విభజన ప్రక్రియ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతుంది ఈ నెలాఖరు నాటికి సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది ఈ మేరకు జిల్లా కలెక్టర్లు కార్యాచరణ సిద్ధం చేశారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు పార్టీ పనిచేస్తుంది జనాభా ప్రాతిపదికన బీసీల రిజర్వేషన్లు పెరుగుటకు అవకాశం ఉన్నది పేద బడుగు బలహీన వర్గాల స్థితిగతులు తెలుసుకొనుటకు అవకాశం ఉన్నది మూడు రోజులపాటు గృహాలను గుర్తించి స్టిక్కర్లు అంటించడం జరుగుతుంది తరువాత సర్వే వివరాలు సేకరిస్తారు ప్రజలంతా తమ ఇంటి ముందుకు వచ్చే కుటుంబ సర్వే వారికి వివరాలు అందజేసి సహకరించాలని వారు కోరుతున్నారు ఈ సర్వే జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో చేయడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు మండల ఎంఈవో జుంకిలాల్ ఎంఎన్ ఓ సంజీవరావు గ్రామపంచాయతీ సెక్రటరీ నాని బాబు రూప్ల రవి దేవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల కన్వీనర్ గా కో కన్వీనర్ గా ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన యువజన బిఆర్ఎస్



భద్రాచలం నవంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండల బిఆర్ఎస్ నూతన కన్వీనర్ గా ఆకోజు సునీల్ కుమార్అదేవిధంగా కోకన్వీనర్. గారేపాకపూర్ణచంద్రరావునియామకం పట్ల భద్రాచలం మండల బిఆర్ఎస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో సునీల్ కుమార్ పూర్ణచంద్రరావు గార్ల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కటింగ్ నిర్వహించారుఈ సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ హామీలు అమలు కొరకు కార్యాచరణ రూపొందించాలని ఆకాంక్షించి శాలువాతో సత్కరణ చేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలారాజు,కావూరి సీతామహాలక్ష్మి, అంబటి కర్ర కృష్ణ ,లంకపల్లి విశ్వనాథం, పసుపులేటి రమేష్. అయినాల రామకృష్ణబిఆర్ఎస్ యువజన నాయకులు డానియల్ ప్రదీప్. బద్ది బాబి. గోసుల వెంకటశ్రీనివాస్. గుంజ సాయిరాం. ఆపోజిట్ పృధ్వి వింజం నాగసాయి మల్లెల నాని. గోళ్ళ గణేష్ . అయినాల హరీష్. కీళ్ల సమర్ కుమార్. తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి ప్రాజెక్టులను సమీక్షించిన సిఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ నవంబర్ 06 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు ఈ పర్యటనలో నవీన్ నగర్ మరియు వినాయక్ నగర్ బస్తీలను సందర్శించారు అక్కడ కొనసాగుతున్న కొత్త సీసీ రోడ్ల నిర్మాణాలను సమీక్షించారు సీసీ రోడ్డు నిర్మాణం నవీన్ నగర్ వినాయక్ నగర్ బస్తీల్లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వాటర్ వర్క్స్ మేనేజర్ రాజేందర్ కాంట్రాక్టర్ తో కలిసి సీఎన్ రెడ్డి పరిశీలించారు నాణ్యతకు పెద్దపీట నాణ్యతలో రాజీపడకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కార్పొరేటర్ ఆదేశించారు స్థానిక కాంగ్రెస్ నాయకులు తనిఖీ పర్యటనలో పాల్గొని ప్రాంత అభివృద్ధికి తమ నిబద్ధతను చాటుకున్నారు తనిఖీ పర్యటన రహమత్ నగర్ డివిజన్ అభివృద్ధి సంక్షేమం కోసం కార్పొరేటర్ సిఎన్ రెడ్డి నిబద్ధతను నాణ్యమైన మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అతను ఆ ప్రాంతంలోని నివాసితుల జీవన పరిస్థితులను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాడు.

## రహమత్ నగర్ డివిజన్‌లో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



జూబ్లీహిల్స్ నవంబర్ 06 (నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కులాల జనాభా వివరాల సేకరణలో భాగంగా జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు యూసుఫ్ గూడా సర్కిల్- 19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సర్వేలో డివిజన్‌లోని ప్రతి ఇంటి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు నివాసితులందరూ తమ కుటుంబ సభ్యుల పేర్లు వివరాలను నమోదు చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను సర్వేలో పాల్గొనాలని సిఎన్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే అనేది రాష్ట్ర ప్రభుత్వం తన పౌరుల అవసరాలు జనాభా వివరాలను బాగా అర్థం చేసుకోవడానికి చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సర్వేలో పాల్గొనడం ద్వారా నివాసితులు తమ సంఘం అభివృద్ధికి సంక్షేమానికి సహకరించవచ్చు ఈ కార్యక్రమం ఈఈ రాజ్ కుమార్ డీపీఓ వెంకట్ కిషన్ రావు ఇతర జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలపై కేటీఆర్ మండిపడ్డారు




జూబ్లీహిల్స్ నవంబర్ 04 (నిజం చెపుతాం న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సాగునీటి ప్రాజెక్టులపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలపై కేటీ రామారావు మండిపడ్డారు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ సాగునీటి రంగంలో కేసీఆర్ సాధించిన విజయాలను కొనియాడారు సాగునీటి రంగంలో దేశంలో ఏ నాయకుడూ చేయలేని అద్భుత కృషి కేసీఆర్ చేశారని కేటీఆర్ అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టును ఆయన నిర్మించారు ఇది ఆయన విజన్‌కు నిదర్శనం గతంలో మేఘా ఇంజినీరింగ్‌ను ఈస్ట్ ఇండియా కంపెనీ అని పిలిచిన ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డిని కేటీఆర్ టార్గెట్ చేశారు కేసీఆర్ ప్రజల సంక్షేమం కంటే కమీషన్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులను సమర్థించిన కేటీఆర్ నిరాధారమైన ఆరోపణలకు ప్రతిపక్షాలను విమర్శిస్తుంది హైదరాబాద్ కు నీళ్లు తీసుకురావటానికి మేము సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టాం కానీ ఈ ప్రభుత్వం మున్సిపల్ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోలేదు.

## హిమాలయ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్...?

**- భారీగా ఎగిసి పడుతున్న మంటలు నేల మట్టమైన పరిశ్రమ.**



షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 6 నందిగామ మండల కేంద్రంలోని హిమాలయ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ (కంసన్) పరిశ్రమలో మంగళవారం అర్థరాత్రి ఒకసారిగా మంటలు చెలరేగాయి. పరిశ్రమలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక షెడ్డులో భారీ మంటలు ఎగిసిపడుతూ అందరూ చూస్తుండగానే క్షణాల్లో పూర్తిగా నేల మట్టం అయిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. పరిశ్రమలోని మరో షెడ్డుకు మంటలు వ్యాపించకుండా ప్రయత్నిస్తున్నారు. దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా దగ్గుపాటి బాబురావు



హుజూర్ నగర్ ,నవంబర్6,నిజం చెపుతాం: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని కౌడిన్య ఫంక్షన్ హాల్ నందు బుధవారం మాల మహానాడు రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగినది. ఇట్టి సదస్సుకు మాల మహానాడు జాతీయ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరైనారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వీర్జాల వేణు బలరాం అధ్యక్షతన హుజూర్ నగర్ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ గా దగ్గుపాటి బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ జెఎసి సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ముక్తకంఠంతో ఖండించారు. వర్గీకరణ అంశం పై న్యాయస్థానానికి పార్లమెంటులో చట్టం చేయాలని తెలిసి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కులాలతో ఆటలాడుకుంటున్నాయన్నారు. నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి తన వంతుగా నిస్వార్థంగా పనిచేస్తానని తెలియజేశారు. సమావేశానికి వచ్చిన మాల కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రమల రాములు, తాళ్లమల్ల హుస్సేన్, పోతుల జ్ఞానయ్య, నరసింహారావు, బెంజిమెన్ శ్రీను, కోల్లపూడి దయాకర్, రాములు, మాజీ ఎంపీపీ నిర్మల సైదులు, పున్నయ్య, నరేందర్, కామళ్ల క్రాంతి, కోటమ్మ, భిక్షంసావిత్రి, రాములు, అరుణ్. దశరథ, హరీష్, వినోద్, కిషోర్, బాబు, అరుణ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, ప్రవీణం, రవి, జాన్, బిక్షం,తదితరులు పాల్గొన్నారు



## కులగణనలో భాగంగా ఎమ్మెల్యేల ఇండ్లకు స్టిక్కర్లను అతికించిన డిప్యూటీ కమిషనర్లు...





గండిపేట్, నవంబర్ 6 (నిజం చెపుతాం): రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం కార్వాన్, నాంపల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో అధికారులు సర్వే చేపట్టారు. మొదటి రోజు సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ను టోలిచౌకి హకీంపేట్ నివాసంలో కలిసి ఆయన ఇంటికి స్టిక్కరింగ్ వేశారు. అంతేకాకుండా సర్కిల్ 12 డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి మెహిదిపట్నంలోని ఫస్ట్ లాన్సర్ అహ్మద్ నగర్ లో నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ నివాసానికి వెళ్లగా ఆయన మహారాష్ట్రకు క్యాంపెనింగ్ కు వెళ్ళాడు. దీంతో అధికారులు ఎమ్మెల్యే నివాసానికి స్టిక్కరింగ్ వేసారు. రెండు రోజుల పాటు స్టిక్కరింగ్, మెటీరియల్ ప్రక్రియ పూర్తవుతుందని 8 వ తేది నుండి సర్వే చేపడతామని అధికారులు తెలిపారు.

## నూతనంగా పారంభించిన మెడికల్ స్టోర్...



శేరిలింగంపల్లి, నవంబర్ 06 ( నిజం చెపుతాం ) : - కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ బి బ్లాకుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి గణేష్ మెడికల్ %డ% జనరల్ స్టోర్‌ను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ %డ% మాదాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి కొండాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఈరోజు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన పెద్దలు మెడికల్ షాప్ యాజమాన్యం, సీనియర్ ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్ రూపా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సుభాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో ప్రపంచ రికార్డును సృష్టించిన శ్రీ చైతన్య విద్యాసంస్థ




శేరిలింగంపల్లి, నవంబర్ 06 ( నిజం చెపుతాం ) : - 20 రాష్ట్రాలు 120 బ్రాంచులు 10000 మంది విద్యార్థులు. ఒకటి నుంచి 600 గణిత సూత్రాలను అప్పజెప్పి అబ్బురపరిచారు. ప్రైమరీ ప్రీ ప్రైమరీ విద్యార్థులు. భారత విద్యారంగంలో శ్రీ చైతన్య అంటేనే ఒక సంచలనం ఇప్పటికే మూడు ప్రపంచ రికార్డులు సృష్టించి విజయకేతనాన్ని ఎగరవేసిన .తాజాగా జరిగిన గురువారం మరో ప్రపంచ రికార్డును సృష్టించింది. నల్లగండ్ల బ్రాంచ్ కు చెందిన మెమరిక్స్ విభాగానికి చెందిన ప్రైమరీ ప్రీ ప్రైమరీ విద్యార్థులు రెండున్నర సంవత్సరాల నుండి పది సంవత్సరాల లోపు విద్యార్థులు 600 గణిత సూత్రాలను అవలీలగా చెప్పి సూపర్ హైట్రిక్ వరల్డ్ రికార్డ్ సృష్టించి విజయకేతనం ఎగురవేశారు. నల్లగండ్ల బ్రాంచ్ కు చెందిన ప్రిన్సిపల్ వాణి గారు ఈ విజయానికి ప్రోత్సహించిన సహకరించిన శ్రీ చైతన్య సిఓఏ పుష్పవల్లి, ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనితా, అకాడమీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, నల్లగండ్ల ప్రైమరీ ఇంచార్జ్ అమలా, ప్రాథమిక విభాగానికి చెందిన ఉపాధ్యాయులకు , తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు గ్రామస్తులు

మాడ్గుల నవంబర్ 6(నిజం చెపుతాం) :భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ కుర్మేడు గేట్ లో మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి గ్రామానికి చెందిన గజ్జ నిర్మల నగేష్ ల కుమారులు.చి??సాయి చరణ్. చి?? సాత్విక్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం కుర్మేడ్ గేటు వద్ద భాగ్యమ్మ ఫంక్షన్ హాల్లో జరగగా మాడ్గుల మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు గ్రామస్తులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కమిటీ నాయకులు సుద్ధపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్,మాడ్గుల తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్,మాజీ కాంగ్రేస్ మండల అధ్యక్షులు మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,సుద్దపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార. నర్సింహా,సుద్ధపల్లి గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య( చంటి) గజ్జ సత్యం గౌడ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,మాడ్గుల విజయ డైరీ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు గజ్జ సత్యం గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్,మాజీ తాజా ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్ గౌడ్,

## వంద సభ్యత్వాలు చేసిన వాళ్లకు సన్మానంచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 6 కొత్తూరు మండలం లోని బిజెపి వంద సభ్యత్వాలు పూర్తి చేసిన వారికి సన్మాన కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య గారు, పార్లమెంట్ కో కన్వీనర్ అండాపురం నర్సింహా గౌడ్ గారు హాజరు కావడం జరిగింది.కొత్తూరు మండలం లోని వందకు పైగా బిజెపి సభ్యత్వాలు పూర్తి చేసిన నాయకులకు, కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు, అందె బాబయ్య గారు వారిని షాలువాతో సన్మానించడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూప్రతి పోలింగ్ బూత్ లలో రెండు వందల సభ్యత్వాలు పూర్తి చేయాలని అన్నారు.ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం పై వ్యతిరేకత తో ఉన్నారు కాబట్టి ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. పార్టీ లో కష్ట పడ్డ వాళ్లకే పదవులు వస్తాయని అన్నారు

## పూలదండలతో సన్మానించిన ట్రాఫిక్ పోలీసులు...





**- స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు...**



గండిపేట్, నవంబర్ 6 (నిజం చెపుతాం): హెల్మెట్ లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ బహుకరణతో పాటు రాంగ్ సైడ్ డ్రైవింగ్ దారులతో పాటు కుటుంబ సభ్యులకు కూడా పుష్పగుచ్చాలు ఇచ్చి ట్రాఫిక్ పోలీసులు సన్మానించారు లంగర్ హౌస్, టోలిచౌకి, గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్న వారందరికీ హెల్మెట్లను బహుకరించారు. అంతేకాకుండా రాంగ్ సైడ్ వచ్చిన వాహనదారులకు కూడా పూలదండలతో సన్మానించారు. అంతేకాకుండా వాహనదారులతో కుటుంబ సభ్యులు ఉంటే వారిని కూడా పుష్పగుచ్ఛమిచ్చి మళ్లీ హెల్మెట్ లేకుండా వాహనం నడపకుండా చర్యలు తీసుకోవాలని వారిని గోషామహల్ ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి తెలిపారు. ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ లో లంగర్ హౌస్, టోలిచౌకి, గోషామహల్, నాంపల్లి, ఆసిఫ్ నగర్ ఇన్స్పెక్టర్లు అంజయ్య, సుధాకర్, బాలాజీ, కిరణ్ కుమార్, బాలకృష్ణ తోపాటు ఎస్సైలు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు.